RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 333, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 08 - మార్చి - 2026 , వెల రూ.5/-

## హోర్ముజ్ వద్ద అమెరికా దళాల కోసం వేచి చూస్తున్నాం: ఇరాన్ హెచ్చరిక



- చమురు రవాణాకు అమెరికా కీలక నిర్ణయం
- హోర్ముజ్ వద్ద నౌకలకు రక్షణగా తమ బలగాలు ఉంటాయన్న అమెరికా
- అమెరికా బలగాలను ఎదుర్కొనేందుకు వేచి చూస్తున్నామన్న ఐఆర్జీసీ

2లో

## అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2లో

- అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదన్న ముఖ్యమంత్రి
- మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ
- మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్న ముఖ్యమంత్రి

# మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం

## మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది

వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం

మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది

వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం.



హైదరాబాద్: మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. "మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాలి " అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.



### రాజ్యసభకు తెలంగాణ కాంగ్రెస్

## అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం!

- పెద్దల సభకు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి
- స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణతో సులువైన ఎన్నిక
- గడువు తర్వాత లాంఛనంగా ప్రకటించనున్న అధికారులు

2లో

## 50 యుద్ధ విమానాలతో ఖమేనీ బంకర్ ను ధ్వంసం చేశాం: ఐడీఎఫ్

2లో

- ఇరాన్ పై తాజాగా జరిగిన దాడిలో పాల్గొన్న 50 యుద్ధ విమానాలు
- టెహ్రాన్ లోని భూగర్భ బంకర్ పై ఇజ్రాయెల్ భీకర దాడి
- ఆపరేషన్ రోర్ ఆఫ్ ది హరియర్ పేరుతో ఇజ్రాయెల్ సైనిక చర్య

### అమెరికా దాడిలో ఇరాన్ యుద్ధనౌక

## మునిగిపోవడంపై జైశంకర్ స్పందన



2లో

- మిలన్-2026 విన్యాసాల్లో మూడు ఇరాన్ యుద్ధ నౌకలు పాల్గొన్నాయన్న జైశంకర్
- మార్చి 1న ఇరాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు కొచ్చి పోర్టులో వాటికి డాకింగ్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడి

## చంద్రబాబు అసెంబ్లీలో తప్పుడు లెక్కలు చెప్పారు

- పేర్ని నాని ధ్వజం
- అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గణాంకాలపై పేర్ని నాని విమర్శలు
- కార్పొరేషన్ల ద్వారా పొందుతున్న రుణాలను దాచిపెట్టారని ఆరోపణ
- గీతం యూనివర్సిటీ ఆక్రమించిన భూములను క్రమబద్ధీకరిస్తున్నారన్న నాని



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గణాంకాలు, బడ్జెట్ వివరాలపై మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సభ సాక్షిగా అప్పుల విషయంలో తప్పుడు లెక్కలు చెప్పారని ఆయన ఆరోపించారు. గతేడాది సుమారు రూ. 1.03 లక్షల కోట్ల అప్పు చేసిన ప్రభుత్వం, ఈ ఏడాది రూ. 97 వేల కోట్లు తీసుకుంటామని మిగతా..2లో

## రేవంత్ రెడ్డికి అమెరికాలోని డెలావర్ రాష్ట్ర గవర్నర్ ఆహ్వానం

- రేవంత్ రెడ్డిని కలిసిన డెలావర్ గవర్నర్ మాట్ మేయర్
- ప్రజాక్షేమం, పాలనా సంస్కరణలపై చర్చ
- డెలావర్ రాష్ట్ర పర్యటనకు రావాలని రేవంత్ కు ఆహ్వానం



హైదరాబాద్: అమెరికాలోని డెలావర్ రాష్ట్ర గవర్నర్ మాట్ మేయర్ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ముఖ్యంగా ఆరోగ్యం, విద్య మరియు సాంకేతిక రంగాలలో పరస్పర సహకారంపై కీలక చర్చలు జరిగాయి. వీరి భేటీలో ప్రజాక్షేమం, పాలనా సంస్కరణలే ప్రధాన ఎజెండాగా నిలిచాయి. డెలావర్ రాష్ట్రంలో తాము విజయవంతంగా అమలు చేసిన పేద, మధ్యతరగతి ప్రజల గృహ నిర్మాణ పథకాలు, రుణమాఫీ కార్యక్రమాల గురించి మాట్ మేయర్ ఈ సందర్భంగా మిగతా..2లో

## ప్రాజెక్టుల నాణ్యతలో రాజీ పడొద్దు: సీఎం చంద్రబాబు



2లో

- పోలవరం, వెలిగొండ సహా పలు కీలక ప్రాజెక్టుల ప్రగతిపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- దెబ్బతిన్న పోలవరం డయాఫ్రం వాల్ స్థానంలో కొత్తది నిర్మించాలని నిర్ణయం
- నిపుణుల నివేదికలు ఉన్నప్పటికీ.. ప్రజా భద్రతకే ప్రాధాన్యత అని వెల్లడి



2లో

## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్

- చంద్రబాబు జనాభా విధానంపై వైఎస్ షర్మిల వ్యంగ్యం
- ఉన్న పిల్లలకే దిక్కులేదు.. ఇప్పుడు ముగ్గురు ఎందుకని ప్రశ్న
- నిరుద్యోగులు ఆటోలు, ట్యాక్సీలు నడుపుకుంటున్నారని ఆవేదన
- రాష్ట్ర అప్పులు 12 లక్షల కోట్లకు చేరాయని మండిపాటు

# ప్రపంచంలో పేరున్న పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకొస్తున్నాం

## 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగాలు కల్పించాం

- పారిశ్రామికవేత్తలు వెళ్లిపోతున్నారంటూ వైసీపీ దుష్ప్రచారం
- గత పాలకులు మెడికల్ కాలేజీలకు భూమిని చూపించలేదని ఆరోపణ
- పీపీపీ విధానంలో నిర్మిస్తే అది ప్రైవేట్ పరం కాదని స్పష్టీకరణ
- గత పాలనలో ఎక్సైజ్‌లో అతిపెద్ద కుంభకోణమన్న చంద్రబాబు



అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 20 నెలల్లో 6.28 లక్షల మందికి ఉద్యోగాల కల్పించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ మేరకు ఎంఎస్ఎంఈలో 2.48 లక్షలు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1.46 లక్షలు, పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. మెగా డీఎస్సీ, పోలీసు కానిస్టేబుళ్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు 30,500 కల్పించామని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చామని..అంతకంటే ఎక్కువ ఉద్యోగాలే కల్పించి హామీని నిలబెట్టుకుంటామని ఉద్ఘాటించారు. ఇందుకోసం ఓ కమిటీని కూడా నియమించామని అన్నారు. పెట్టుబడులు, మిగతా..2లో

## గద్దర్ అవార్డుల ప్రకటన..

- చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం
- జయసుధకు ఏఎన్నార్ అవార్డు
- ఉత్తమ చిత్రం - రాజు వెడ్స్ రాంబాయి
- ఉత్తమ నటుడు - నాగ చైతన్య (తండేల్)
- ఉత్తమ నటి - రష్మిక (ది గర్ల్‌ఫ్రెండ్)
- ఉత్తమ దర్శకుడు - సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి)




అమరావతి: 2025లో విడుదలైన చిత్రాలకు సంబంధించి 'గద్దర్ ఫిలిం అవార్డ్స్-2025' విజేతలను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. జ్యూరీ సభ్యులు ఈరోజు విజేతల పేర్లను ప్రకటించారు. మెగాస్టార్ చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో సత్కరించనున్నారు. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెన్సార్ పూర్తి చేసుకున్న మిగతా..2లో

# 50 యుద్ధ విమానాలతో ఖమేనీ బంకర్ ను ధ్వంసం చేశాం: ఐడీఎఫ్

ఢిల్లీ: ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ఉపయోగించే భూగర్భ బంకర్ ను ఇజ్రాయెల్ దళాలు ధ్వంసం చేశాయి. తాజా దాడిలో దాదాపు 50 యుద్ధ విమానాలు పాల్గొన్నాయని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) అధికారికంగా వెల్లడించింది. 'ఆపరేషన్ రోర్ ఆఫ్ ది హారియర్' పేరుతో ఈ దాడిని నిర్వహించినట్లు తెలిపింది. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ విభాగం అందించిన పక్కా సమాచారంతో, టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న లీడర్ షిప్ కాంప్లెక్స్ కింద నిర్మించిన భారీ భూగర్భ బంకర్ ను లక్ష్యంగా చేసుకుని ఈ వైమానిక దాడులు జరిగాయి. అత్యవసర సమయాల్లో యుద్ధ కార్యకలాపాలు నిర్వహించడానికి, తమ మిలిటరీ ప్లాన్స్ అమలు చేయడానికి ఇరాన్ పాలకులు ఈ బంకర్ ను ఎన్నో ఏళ్ల పాటు శ్రమించి నిర్మించుకున్నారని ఐడీఎఫ్ పేర్కొంది. అనేక వీధులకు విస్తరించి ఉన్న ఈ బంకర్ లో సీనియర్ అధికారుల కోసం మీటింగ్ రూమ్ లు, ఎంట్రీ పాయింట్లు ఉన్నాయని, దీనిని ఖమేనీ వినియోగించుకునేలోపే ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ సైన్యం వివరించింది. ఖమేనీ హతం తర్వాత కూడా ఇరాన్ సీనియర్ అధికారులు ఈ కాంప్లెక్స్ ను వినియోగిస్తున్నారని ఐడీఎఫ్ తెలిపింది. ఈ దాడి ద్వారా ఇరాన్ అత్యంత కీలకమైన కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను దెబ్బతీశామని, ఇది ఆ దేశ మిలిటరీ సామర్థ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఇరాన్ లోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన ఈ ప్రాంతాన్ని సుదీర్ఘ నిఘా అనంతరం ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

# అమెరికా దాడిలో ఇరాన్ యుద్ధనౌక మునిగిపోవడంపై జైశంకర్ స్పందన

ఢిల్లీ: ఢిల్లీలో జరుగుతున్న రైసినా డైలాగ్ 2026 వేదికగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ హిందూ మహాసముద్రంలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇరాన్ నౌకలకు భారత్ ఇచ్చిన అనుమతులపై కీలక వివరణ ఇచ్చారు. శ్రీలంక తీరంలో అమెరికా సబ్‌మెరైన్ దాడిలో ఇరాన్ యుద్ధనౌక మునిగిపోయిన కొన్ని రోజులకే ఈ వ్యాఖ్యలు రావడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

జైశంకర్ వివరించిన ప్రధానాంశాలు ఇవే:

హిందూ మహాసముద్రంలో మూడు ఇరాన్ నౌకలు (ఐరిస్ దేనా, ఐరిస్ లావన్, ఐరిస్ బుషెహర్) ఫిబ్రవరిలో విశాఖపట్నంలో జరిగిన మిలాన్-2026 (మిలన్ 2026) విన్యాసాల్లో పాల్గొన్నాయి. అయితే, మార్చి మొదటి వారంలో అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య యుద్ధం ముదరడంతో ఈ నౌకలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. మార్చి 1న ఇరాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు, మానవీయ కోణంలో ఆలోచించి వాటికి కొచ్చి పోర్టులో డాకింగ్ అనుమతి ఇచ్చినట్లు జైశంకర్ తెలిపారు. ఆ నౌకల్లో యువ క్యాడెట్లు ఉన్నారని, వారు అనుకోని పరిస్థితుల్లో ఈ పరిణామాల మధ్య చిక్కుకున్నారని ఆయన పేర్కొన్నారు. శ్రీలంక తీరానికి సమీపంలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ.. మార్చి 4న అంతర్జాతీయ జలాల్లో ఉన్న ఇరాన్ ఫ్రిగేట్ 'ఐరిస్ దేనా'పై అమెరికా సబ్‌మెరైన్ టార్పెడోతో దాడి చేయడంతో అది మునిగిపోయిందని గుర్తుచేశారు. భారత్ చట్టపరమైన అంశాల కంటే మానవత్వానికే పెద్దపీట వేసిందని, తాము తీసుకున్నది సరైన నిర్ణయమని జైశంకర్ స్పష్టం చేశారు. హిందూ మహాసముద్రంలో విదేశీ సైనిక స్థావరాల ఉనికి అనేది వాస్తవమని, ఈ నేపథ్యంలో భారత్ అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు.

# హోర్ముజ్ వద్ద అమెరికా దళాల కోసం వేచి చూస్తున్నాం: ఇరాన్ హెచ్చరిక

ఢిల్లీ: అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసిన విషయం తెలిసిందే. దీనితో తమ భద్రతా బలగాలు హోర్ముజ్ నుంచి వెళ్లే నౌకలకు రక్షణగా ఉండేందుకు సిద్ధమయ్యాయని అమెరికా ప్రకటించింది. ఈ ప్రకటనపై ఇరాన్ స్పందించింది. చమురు రవాణాకు కీలకమైన ఈ హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా బలగాలను ఎదుర్కొనేందుకు వేచి చూస్తున్నామని ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ) హెచ్చరించింది. హోర్ముజ్ మీదుగా చమురు నౌకలకు రక్షణగా తమ బలగాలు వెళతాయని అమెరికా ఇంధన మంత్రి క్రిస్ రైట్ ప్రకటించారు. ఐఆర్జీసీ ప్రతినిధి అలీ మహమ్మద్ నైనీ మీడియాతో మాట్లాడుతూ, అమెరికా ఏదైనా నిర్ణయం తీసుకోవడానికి ముందు 1987లో సూపర్ ట్యాంకర్ బ్రిడ్జ్‌టన్‌కు జరిగిన ప్రమాదాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. అలాగే ఇటీవల ఆ దేశ చమురు ట్యాంకర్లను కూడా తాము లక్ష్యంగా చేసుకున్నామని గుర్తు చేశారు. 1987లో కువైట్‌కు చెందిన బ్రిడ్జ్‌టన్ ట్యాంకర్ పర్షియన్ గల్ఫ్ మీదుగా వెళుతుండగా నాటి ఉద్రిక్తల కారణంగా అమెరికా నౌకాదళం ఆ నౌకకు రక్షణ కల్పించింది. ఆ నౌకను ఐఆర్జీసీ లక్ష్యంగా చేసుకుంది. ఫార్సీ దీవుల సమీపంలో నౌక వెళ్లే మార్గంలో నీటి అడుగున పేలుడు పదార్థాలను ఏర్పాటు చేసి దాడికి పాల్పడింది. అయితే ఈ పేలుడులో నౌక దెబ్బతిన్నప్పటికీ ప్రయాణంలో ఇబ్బంది రాలేదు. మొత్తానికి లక్ష్యాన్ని చేరుకుంది.

# ప్రాజెక్టుల నాణ్యతలో రాజీ పడొద్దు: సీఎం చంద్రబాబు

అమరావతి: ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం, వెలిగొండ, హంద్రీ-నీవా, చింతలపూడి లిఫ్ట్ సహా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిపై ఆయన అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కీలకమైన పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ దెబ్బతిన్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. "దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌కు మరమ్మతులు చేస్తే సరిపోతుందని నిపుణులు నివేదికలు ఇచ్చినా, నాణ్యత, ప్రజా భద్రత విషయంలో రాజీ పడకూడదనే ఉద్దేశ్యంతోనే కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం" అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఝుంఝూవతి రబ్బర్ డ్యాం కొట్టుకుపోయిన ఘటనను గుర్తు చేస్తూ, నిర్మాణాల్లో నాణ్యతా లోపాలను సహించేది లేదన్నారు. తమ ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్, వరికపూడిశెల లిఫ్ట్, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులపైనా ఈ సమీక్షలో చర్చించారు.

# చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జనాభా నియంత్రణ ఎత్తివేత, ఎక్కువ మంది పిల్లలను కనడంపై అసెంబ్లీలో చేసిన ప్రకటన పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యంగ్యంగా స్పందించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. "చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదం. ఉన్న బిడ్డలకే దిక్కులేదు... ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనాలా? మీరిచ్చే బోడి 25 వేల కోసం మూడో బిడ్డను కనమంటారా? ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆటోలు తోలుకుంటూ, ట్యాక్సీ డ్రైవర్లుగా బ్రతుకుతున్నారు. రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు కాలేదు. మీరు, జగన్ గారు కలిసి రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ఉద్యోగుల జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆరోగ్య శ్రీ పథకానికి 3 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్ పథకానికి 6 వేల కోట్లు బకాయిలు పెట్టారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారు. మాఫియాలు చేసుకుంటూ, రాష్ట్రాన్ని దోచుకుంటూ... బిడ్డలను కనమని చెబితే ఎలా చంద్రబాబు గారూ?" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

# అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయనని, అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామని అన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే సన్న బియ్యం ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫామ్ హౌస్‌లో పడుకునే వారికి పేదవారి కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. మన ప్రాంతాన్ని మనం అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. అందర్నీ కలుపుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

# రాజ్యసభకు తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం!



హైదరాబాద్: తెలంగాణ నుంచి ఖాళీగా ఉన్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైంది. ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిల ఎన్నిక లాంఛనంగా మారింది. బరిలో ఉన్న ఏకైక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో వీరికి పోటీ లేకుండా పోయింది. రాజ్యసభ ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి 10 మంది ఎమ్మెల్యేలు మద్దతుగా ప్రతిపాదించాల్సి ఉంటుంది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన కాంతే సాయన్న నామినేషన్ పత్రాలకు తగినంత మంది ఎమ్మెల్యేల మద్దతు లేదని రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి నిర్ధారించి, దానిని తిరస్కరించారు. మరోవైపు, తగిన సంఖ్యాబలం లేకపోవడంతో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. దీంతో కాంగ్రెస్ అభ్యర్థులిద్దరే బరిలో మిగిలారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంది. ఆ సమయం ముగిసిన వెంటనే, సింఘ్వీ, నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించి, ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అయిన అభిషేక్ మను సింఘ్వీకి తెలంగాణ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించడం ఇది రెండోసారి. ఇక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, రాజకీయ వ్యూహకర్తగా పేరున్న వేం నరేందర్ రెడ్డి తొలిసారిగా పెద్దల సభలో అడుగుపెట్టనున్నారు.

# ప్రపంచంలో పేరున్న పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకొస్తున్నాం

మౌలిక సదుపాయాలు, ఐటీ, ఉద్యోగాల కల్పన, వైద్య, విద్య తదితర రంగాలపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.

గత పాలనలో యువత పొరుగు రాష్ట్రాలకు వలస పోయింది

అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'2019-24 మధ్య ఏపీ బ్రాండ్ పూర్తిగా దెబ్బతిన్నది. జాకీ, అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ లాంటి కంపెనీలు రాష్ట్రాన్ని వదిలిపెట్టి పోయాయి. వైసీపీ ఉన్నంత వరకూ ఏపీకి తిరిగి రామని చెప్పి మరీ ఆ కంపెనీలు వెళ్లిపోయాయి. పూర్తిగా నెగెటివ్ ఇమేజ్‌ని సృష్టించి గత పాలకులు వెళ్లారు. 2019-20 నుంచి 2023-2024 ఆర్థిక సంవత్సరంలో 913 కంపెనీలు మూతపడినట్లు ఆర్బీఐ నివేదికలో పేర్కొంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే చిరునామా ఏపీ ఉండేది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ ఉంది. 26 పాలసీలతో వేగంగా పెట్టుబడులకు అనుమతులు ఇస్తున్నాం. పర్యాటకానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు కూడా ఏర్పాటు చేస్తున్నాం. అలాగే పారిశ్రామిక ప్రోత్సాహకాలను కూడా రూ.210 కోట్ల మేర విడుదల చేశాం. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వాటిద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లు అభివృద్ధి చేస్తున్నాం. 2047కు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ తయారవుతుంది. విశాఖ ఐటీ, జీసీసీల కేంద్రంగా తయారవుతుంది. ఎవరూ ఊహించనన్ని పెట్టుబడులు విశాఖకు వచ్చాయి' అని ముఖ్యమంత్రి అన్నారు.

పేరున్న పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి

'అమరావతికి క్వాంటం లాంటి ఎకోసిస్టం వస్తోంది. తిరుపతిని కూడా స్పేస్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్సు పరిశ్రమలతో అభివృద్ధి చేస్తాం. గూగుల్, టాటా- టీసీఎస్ లాంటి పెద్ద కంపెనీలు విశాఖకు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ వస్తోంది. 20 నెలల్లోనే ప్రపంచంలోనే పేరున్న పరిశ్రమలు కంపెనీలు ఏపీకి వచ్చాయి. ఈ నెలలో ఆర్సెలార్ మిట్టల్, వచ్చే నెలలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం. ఏఎం గ్రీన్ ద్వారా గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి కూడా శ్రీకారం చుట్టాం. ఎన్టీపీసీ ద్వారా 1.85 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీ తయారీ కోసం కూడా ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. టాటా సంస్థ కూడా రూ.6 వేల కోట్ల పెట్టుబడులతో యూనిట్ ఏర్పాటు చేయబోతోంది. ఇలా ప్రముఖ సంస్థలన్నీ రాష్ట్రానికి పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. భవిష్యత్తులో ఈ పెట్టుబడులను సుస్థిరం చేయడానికి పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. గత ప్రభుత్వంలో యువత పొరుగు రాష్ట్రాలకు వలస పోయిన పరిస్థితి. పెట్టుబడులకు ప్రిఫర్డ్ డెస్టినేషన్‌గా ఏపీ మారుతుంది. ఎన్డీఏ పాలన ఉన్నంత కాలం ఏపీకి పారిశ్రామిక వేత్తలు క్యూ కడతారు. దీనిని భరించలేక వైసీపీ నెగటివ్ ప్రచారాన్ని మొదలు పెట్టింది పెట్టుబడులు అంటే విముఖత చూపిస్తున్నట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారు' అని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

## ఆవిష్కరణలు, నైపుణ్యాలకు పదును పెడుతున్నాం

'ఏపీ అంటే పెట్టుబడిదారుల్లో విశ్వాసం కల్పించాం. ఏపీ అంటే బ్రాండ్ అనే పేరు మళ్లీ తీసుకువచ్చాం. భారత్‌లో తొలి క్వాంటం కంప్యూటర్ వ్యాలీ అమరావతికి వచ్చింది. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతి క్వాంటం వ్యాలీకి అడ్రస్‌గా మారుతుంది. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని 5 జోన్లలో ఆవిష్కరణలకు, నైపుణ్యాలకు పదును పెడుతున్నాం. గత ప్రభుత్వంలో ఎవరికీ నైపుణ్యాలను కల్పించలేక పోయారు. మా ప్రభుత్వంలో మానవ వనరులను అభివృద్ధి చేయటంతో పాటు అత్యుత్తమ ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుంది' అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

మెడికల్ కాలేజీల నిర్మాణానికి భూమి చూపించలేదు

'దేశంలోనే తొలిసారి ప్రజలందరికీ వర్తింపచేసేలా యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకువస్తున్నాం. రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా వైద్య సేవలు అందించేలా ఈ విధానం ఉంటుంది. అతి తక్కువ వ్యయంతోనే వైద్య చికిత్సలు అందేలా చర్యలు చేపడుతున్నాం. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణం చేపడుతున్నాం. గత పాలకులు కనీసం వైద్య కళాశాలలకు భూమి కూడా చూపించలేదు. ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పీపీపీ అంటే ప్రైవేటు కాదని మరోమారు ప్రజలకు చెబుతున్నాం. ఇది పూర్తిగా ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుంది. అన్ని మెడికల్ కళాశాలల్లోనూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే సేవలు అందుతాయి. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రతీ ఒక్కరి ఆరోగ్యం కోసం డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నాం. ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం స్పష్టం చేశారు.

తెలుగును కాపాడే బాధ్యత తీసుకుంటాం

'విద్యా రంగంలో మరింత మెరుగైన ఫలితాల కోసం ఏటా రాష్ట్రంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగులతో సమీక్షించుకుంటున్నాం. గత పాలకుల వల్ల విద్యా రంగం దిగజారి పోయింది. ప్రాథమిక విద్య ఎక్కడైనా మాతృభాషలోనే ఉంటుంది. ప్రపంచానికి తెలివైన యువతను అందించటంతో పాటు తెలుగును కాపాడుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

ప్రముఖ కంపెనీలతో పర్యాటక ప్రాజెక్టులు అనుసంధానం

'అతిథి దేవోభవ అన్నది మన విధానం. దీనిని అనుసరించే పర్యాటక విధానాన్ని రూపొందించాం. ప్రకృతి వనరులకు మన రాష్ట్రంలో కొదవలేదు. భూకేటాయింపులు సహా వివిధ ప్రోత్సాహకాలను ప్రాజెక్టులకు అందిస్తున్నాం. పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేలా పర్యాటక పాలసీకి రూపకల్పన చేశాం. 102 ఎంఓయుల ద్వారా రూ.18 వేల కోట్ల పెట్టుబడులు కూడా రాష్ట్రానికి వచ్చాయి. 3.4 లక్షల మందికి దీని ద్వారా ఉద్యోగాలు వస్తాయి. 7,348 హోటల్ గదుల నిర్మాణానికి అనుమతులు కూడా ఇచ్చాం. సూర్యలంక బీచ్‌ను గోవాతో పోటీ పడేలా తీర్చిదిద్దుతాం. అఖండ గోదావరి, పాపికొండలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం. గండికోట మన దేశపు గ్రాండ్ కాన్యన్. దీనిని కూడా అద్భుతంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ప్రసాద్ స్కీమ్ కింద వివిధ దేవాలయాలను కూడా అభివృద్ధి చేయబోతున్నాం. కారావాన్, హోం స్టేలు, టెంట్ సిటీల ద్వారా పర్యాటకాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నాం. అంతర్జాతీయ స్థాయి కంపెనీలతో వీటిని అనుసంధానించి పర్యాటక ప్రాజెక్టులు పెద్ద ఎత్తున తీసుకు వస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఎక్సైజ్‌లో కుంభకోణానికి పాల్పడ్డారు

'గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో అతిపెద్ద కుంభకోణం చేశారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీని వేసి విచారణ చేస్తున్నాం. సొంత బ్రాండ్లు తెచ్చి వ్యాపారం చేసి ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేశారు. ఇప్పుడు మొత్తం పారదర్శకంగా మార్చి అంతర్జాతీయ బ్రాండ్లు తీసుకువచ్చాం. ఎవరు తప్పు చేసినా కఠినంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల ఆరోగ్యమే మాకు అత్యంత ప్రాధాన్యం. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం సేవించి 30 వేల మంది వరకూ అనారోగ్యాల పాలై మరణించారు. ప్రస్తుతం ఎక్సైజ్ విధానాన్ని ప్రక్షాళన చేశాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభలో అన్నారు.

# చంద్రబాబు అసెంబ్లీలో తప్పుడు లెక్కలు చెప్పారు

మొదటి పేజి తరువాయి

బడ్జెట్‌లో పేర్కొన్నప్పటికీ, కార్పొరేషన్ల ద్వారా పొందుతున్న రుణాలను మాత్రం దాచిపెడుతోందని విమర్శించారు. కేవలం రెండు నెలల్లోనే రూ. 57 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెప్పడం వాస్తవానికి విరుద్ధమని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నివసిస్తున్న కరకట్ట నివాసం యాజమాన్యంపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని నాని డిమాండ్ చేశారు. అది లింగమనేని రమేశ్ దా? సీఆర్డీయేదా? లేక చంద్రబాబుదా? అన్నది వెల్లడించాలని ప్రశ్నించారు. అలాగే విశాఖలోని గీతం యూనివర్సిటీ ఆక్రమించిన వేల కోట్ల విలువైన భూములను ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా క్రమబద్ధీకరిస్తోందని ఆరోపించారు. తిరుమల లడ్డూ వివాదంపై స్పందిస్తూ, ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని పేర్ని నాని విమర్శించారు. గతంలో జంతువుల కొవ్వు కలిపారని ఆరోపించిన పవన్ కల్యాణ్, ఇప్పుడు అసెంబ్లీలో ఆ మాట మార్చారని ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థ ద్వారా నెయ్యి సరఫరా జరిగిన అంశంపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. వీటికి తోడు రైతులకు రుణమాఫీ, సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, గతంలో తాము నిర్మించిన ఇళ్లనే ఇప్పుడు కొత్తగా ప్రారంభించబోతున్నారని ఆయన దుయ్యబట్టారు.

# గద్దర్ అవార్డుల ప్రకటన..




2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలు, షార్ట్ ఫిలింలను పరిగణనలోకి తీసుకుని విజేతలను ఎంపిక చేశారు. ఈ అవార్డుల ప్రదానోత్సవం మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలను అందజేయనున్నారు.

స్పెషల్ అవార్డులు:

ఎన్టీఆర్ జాతీయ అవార్డు - చిరంజీవి, ఏఎన్నార్ అవార్డు - జయసుధ, పైడి జయరాజ్ అవార్డు - కమల్ హాసన్, నాగిరెడ్డి చక్రపాణి అవార్డు - అశ్వనిదత్

ఫీచర్ ఫిల్మ్:

ఉత్తమ చిత్రం - రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ ద్వితీయ చిత్రం - దండోరా, ఉత్తమ తృతీయ చిత్రం - ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్‌షో, ఉత్తమ నటుడు - నాగ చైతన్య (తండేల్), ఉత్తమ నటి - రష్మిక (ది గర్ల్‌ఫ్రెండ్), ఉత్తమ దర్శకుడు - సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి), ఉత్తమ బాలనటుడు - మాస్టర్ రోహన్ (ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో), ఉత్తమ సహాయ నటుడు - శివాజీ, ఉత్తమ సహాయనటి - భూమిక (యూఫోరియా), బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ ఆన్ నేషనల్ ఇంటిగ్రేషన్ - తండేల్,

ఉత్తమ సోషల్ మెసేజ్ సినిమా - కోర్ట్, ఉత్తమ ప్రజాదరణ చిత్రం - సంక్రాంతికి వస్తున్నాం, ఉత్తమ డాక్యుమెంటరీ - యూనిటీ, బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ పరిచయ దర్శకుడు - సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్), ఉత్తమ బాలల చిత్రం - అనగనగా, ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్ (దండోరా), ఉత్తమ గాయకుడు - అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి), ఉత్తమ గాయని - సాహితీ (కన్నప్ప), ఉత్తమ కథా రచయిత - గుణశేఖర్ (యుఫోరియా), ఉత్తమ స్క్రీన్‌ప్లే - అనిల్ రావిపూడి (సంక్రాంతికి వస్తున్నాం), ఉత్తమ లిరిసిస్ట్ - నందకిశోర్ (కుబేర), ఉత్తమ సినిమాటోగ్రాఫర్ - కార్తిక్ ఘట్టమనేని (మిరాయ్), ఉత్తమ ఎడిటర్ - శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్)., ఉత్తమ సినీ గ్రంథం: ప్రభు (శూన్యం నుండి శిఖరాగ్రాలకు), ఉత్తమ సినిమా విమర్శకుడు: హెచ్ రమేశ్ బాబు.

# రేవంత్ రెడ్డికి అమెరికాలోని డెలావర్ రాష్ట్ర గవర్నర్ ఆహ్వానం

ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా అందరికీ నాణ్యమైన వైద్యం అందించే 'యూనివర్సల్ హెల్త్ కేర్' విధానంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. సాంకేతిక యుగంలో అతి ముఖ్యమైన అంశాలైన సమాచార భద్రత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంలో పాటించాల్సిన నిబంధనలపై కూడా ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని, ఇక్కడి మౌలిక సదుపాయాలను అభినందించిన గవర్నర్ మాట్ మేయర్, భవిష్యత్తులో రెండు రాష్ట్రాల మధ్య ఆర్థిక మరియు సాంకేతిక బంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇదే క్రమంలో, తెలంగాణ నుండి ఒక అధికారిక ప్రతినిధుల బృందంతో కలిసి డెలావర్ రాష్ట్ర పర్యటనకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డెలావర్ ఫస్ట్ లేడీ లారెన్ మేయర్‌తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని, రెండు రాష్ట్రాల మధ్య కుదుర్చుకోబోయే భవిష్యత్ ఒప్పందాల గురించి ప్రాథమిక చర్చలు జరిపారు.

# భవిష్యత్‌లో అనేక దేశాలకు మన విద్యుత్: చంద్రబాబు

దిల్లీ: అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన 'రైసినా డైలాగ్' సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. " ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందే. డిప్లమసీ, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోంది. మన దేశం భవిష్యత్‌లో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధులు పెరుగుతున్నారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5శాతమే ఉంది. 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని చెబుతున్నా. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తాం. భవిష్యత్‌లో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉంది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విభిన్నంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మిస్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయి" అని చంద్రబాబు అన్నారు .

# సోషల్ మీడియా వల్ల మహిళలపై వేధింపులు పెరిగాయి: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: సోషల్ మీడియా వల్ల మహిళలపై వేధింపులు పెరిగాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రత కోసం కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాదని వాటిని అమలు చేసి తీరాలని అన్నారు. మహిళల భద్రత కోసం పురుషులు ముందుకు రావాలనే సందేశంతో తెలంగాణ పోలీసు మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గతంలో మహిళలపై వేధింపులు పట్టణాలకే పరిమితమయ్యేవని ఇప్పుడు వాటి పరిధి పెరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని పథకాలు మహిళల పేరు మీదే అమలు చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీలో వెయ్యి బస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అందుకే వారి ప్రతిభను గుర్తించి తమ ప్రభుత్వం మహిళలకు తగిన ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. హైటెక్ సిటీ వంటి ఖరీదైన ప్రాంతం పక్కన మహిళా ఉత్పత్తుల విక్రయం కోసం ఇందిరా మహిళా స్టాల్స్‌కు స్థలం కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ మహిళల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ, వారి ఉత్పత్తులను ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ ద్వారా విక్రయించేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. తెలంగాణను అగ్రస్థానంలో నిలపడంలో మహిళల కృషి ఎంతో ఉందని అన్నారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారికి అన్ని వేళలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# 'కేరళ స్టోరీ' సినిమాను ఎవరూ చూడటం లేదన్న రాహుల్ గాంధీ... బీజేపీ ఎంపీ భార్య కౌంటర్

ఢిల్లీ: 'ది కేరళ స్టోరీ-2' చిత్రాన్ని ఎవరూ చూడటం లేదని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. రాజకీయ లబ్ధి కోసం కొంతమంది ఈ చిత్రాన్ని ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. నిజమైన కేరళ సంస్కృతి, సంప్రదాయాలు ఏమిటో ఈ దేశ ప్రజలందరికీ తెలుసని అన్నారు. కానీ సమాజంలో విద్వేషాలు పెంచడానికి, కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి కొందరు వ్యక్తులు సినిమాలను, మీడియాను ఆయుధంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుంటున్నారని, అలాంటి కార్యకలాపాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కూడా దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవతలి వారికి సమాధానం చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వరని విమర్శించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ భార్య సురభి తివారీ స్పందించారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సురభి తివారీ తప్పుబట్టారు. ఇంట్లో కూర్చుని ఇలాంటి మాటలు మాట్లాడటం సరైన విధానం కాదని హితవు పలికారు. థియేటర్‌కు వెళ్లి సినిమా చూశాక, దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, కేసులు చదివిన తర్వాత అది నిజమో కాదో ప్రజలే తేల్చుకుంటారని అన్నారు.

# ఇక మీపై దాడులు చేయబోం, క్షమించండి గల్ఫ్ దేశాలకు సారీ చెప్పిన ఇరాన్ ప్రధాని




ఢిల్లీ: అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం కొనసాగుతున్న సమయంలో, గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఆస్తులపై బాంబు దాడులు చేస్తోంది. తమ దేశంపై దాడులు చేస్తే ప్రతిదాడి చేస్తామని గల్ఫ్ దేశాలు కూడా ఇరాన్‌ను హెచ్చరించాయి. ఇలాంటి తరుణంలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ ప్రజలను ఉద్దేశించి అధ్యక్షుడు ఒక టీవీ ఛానల్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై ఇక ఎలాంటి దాడులు జరగబోవని పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. అయితే పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం స్పందించే హక్కు ఉందని స్పష్టం చేశారు. "ఇరాన్ దాడికి గురైన పొరుగు దేశాలకు నా తరపున, ఇరాన్ ప్రజల తరపున క్షమాపణలు చెబుతున్నాను. గల్ఫ్ దేశాలపై ఇక దాడులు జరగవు. ఇరాన్‌పై ఆ దేశాలు దాడి చేయకపోతే తాము కూడా ఎలాంటి క్షిపణులు ప్రయోగించకూడదని తాత్కాలిక నాయకత్వ మండలి నిర్ణయించింది" అని ఇరాన్ స్టేట్ టీవీలో ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పెజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. పొరుగు దేశాలపై దాడులు చేయడం తమ ఉద్దేశం కానేకాదని అన్నారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రం కాకూడదనే ఉద్దేశంతో గల్ఫ్ దేశాలపై దాడులు చేయకూడదని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇరాన్ లొంగిపోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై కూడా పెజెష్కియాన్ స్పందించారు. టెహ్రాన్ లొంగిపోయే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇరాన్ లేదా ఇరాన్ ప్రజలు లొంగిపోవాలనే వారి కలలను వారు సమాధి చేసుకోవాలని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి.**

**మీ కష్టాలని తీర్చటానికే మీ ముందుకు వస్తున్న.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 7: ఇబ్రహీంపట్నం అభివృద్ధిలో భాగంగా అసెంబ్లీ సమావేశల అనంతరం రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లోముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజల వద్దకే పాలనా అందిస్తున్నాం. ప్రజా ప్రభుత్వంలొ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వ్యవస్థ కు స్వస్తి పలకుతూ ఈ కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంది.పోచారం గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకుని తక్షణమే ప్రజలమధ్యనే




పరిష్కారిస్తున్న మన ఎమ్మెల్యే రంగన్న రైస్ మిల్, ప్లై వుడ్ లనుండి వస్తున్న పొల్యూషన్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్థులు పొల్యూషన్ బోర్డు అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తామని హామీ రంగన్న పని తీరుపై హర్షం వ్యక్తం చెస్తున్నాము గ్రామస్థులు ఇది ప్రజాప్రభుత్వం ప్రజలు కోరుకున్న ప్రభుత్వం ప్రజాప్రతినిధులు , అధికారులు అయినా అందరం పని చెసేది ప్రజలకోసమే ప్రజలకు ప్రతీ అధికారి జవాబుదారి తనంగా ఉండాలి. ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సంక్షేమ పథకం పేద ప్రజలకు అందేల చూడటం అధికారుల బాధ్యతనే గ్రామాలలో అండర్ డ్రైనేజి వ్యవస్తను మెరుగుపరచాలి. గ్రామాలలో క్రమం తప్పకుండ సానిటైజింగ్ చేయాలి.అధికారులు అర్హులైన ప్రతీ ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అందించాలి.

# - వ్యక్తిపై హత్యాయత్నం కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసిన కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం నెహ్రూ బస్తి రైలు పట్టాల సమీపంలో ఈ నెల 4వ తేదీన నరేష్ కోరి (40) సంవత్సరాలు అను వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. రైలు పట్టాల వద్ద ఉన్న కిరాణా దుకాణం వద్ద స్నేహితుడితో కలిసి మాట్లాడుతున్న నరేష్ పై నాతరి శ్రీనాథ్,లోకేష్,శివ సంజయ్,వసుకుల ఉదయ్,నాతరి రాజేశ్వరరావు అలియాస్ ఐలయ్య లు దాడి చేశారు. రోకలి బండతో నరేష్ తలపై గట్టిగా కొట్టడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు.తలకు పలుచోట్ల గాయాలు కావడంతో స్పృహ కోల్పోయి ప్రాణాపాయస్థితికి చేరుకున్నాడు.వైద్యం నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి నరేష్ ను తరలించారు.అక్కడ చికిత్స పొందుతున్న నరేష్ పరిస్థితి విషమంగా ఉంది.నెహ్రూ బస్తీ ఏరియాలో నిర్మల అనే మహిళకు చెందిన రెండు అంతస్తుల భవనాన్ని ఐలయ్య కొన్ని నెలల క్రితం ఆక్రమించాడు. అతని వద్ద నిర్మల 4 లక్షల రూపాయలు అప్పుగా తీసుకుంది. ఆమెకు అనారోగ్యం కారణంగా ఇల్లు ఖాళీ చేసి వెళ్లడంతో అప్పు డబ్బులు ఇవ్వకపోవడంతో గత 18 నెలల నుండి ఆ ఇంట్లో ఐలయ్య కుటుంబంతో ఉంటున్నాడు.అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పినా,ఇల్లు ఖాళీ చేయకుండా ఇబ్బంది పెట్టాడు.ఈ విషయంలో నిర్మలకు నరేష్ సపోర్ట్ చేశాడని కక్ష పెంచుకొని ఉద్దేశ పూర్వకంగా నరేష్ పై దాడి చేసిన పైన పేర్కొన్న ఐదుగురు నిందితులను శనివారం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి,వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగిందని కొత్తగూడెం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ వివరాలను వెల్లడించారు.

# ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో వెంకటాపూర్ సర్పంచ్

**-ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక**

**99 రోజుల కార్యచరణను సమర్థవంతంగా అమలు చెయ్యాలి**

**-వెంకటాపూర్ సర్పంచ్ భూజురు పుష్పమ్మ అంజన్ రెడ్డి**




నేటిశుభోదయ: తలకొండపల్లి :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణను సమర్థవంతంగా అమలు చేయాలని తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ భూజురు పుష్పమ్మ అంజన్ రెడ్డి తెలిపారు.సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణను సమర్థవంతంగా అమలు చేయాలని గ్రామంలోని అంగన్వాడీ సెంటర్,ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల, గ్రామ పంచాయతీ భవనం దగ్గర గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులతో పరిసరాలు అన్ని శుభ్రం చేయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అలివేలు, ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్,వార్డు సభ్యులు మొగిలి శెట్టి, గొర్రె మల్లేష్,భైర పాక ఆంజనేయులు, తాండ్ర మహేష్,అంగన్వాడీ టీచర్ కమలమ్మ,పారి శుద్ధ కార్మికులు,గ్రామ పెద్దలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట మండల విద్యాధికారి నిరంజన్ ను సన్మానించిన విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు,సీతారాం ధూళిపాళ.




రాజేంద్రనగర్,మార్చి07(నేటి శుభోదయ):విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి ఉన్నత శిఖరాలకు చేర్చడంలో పాఠశాల మణికొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గండిపేట మండలం ఎంఈఓ నిరంజన్ సేవలు చిరస్మరణీయమని విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు,సీతారాం ధూళిపాళలు తెలిపారు.శనివారం మణికొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్ ఆధ్వర్యములో పాఠశాల ఎంతో ఎదుగుదల చెందినదని,మండల స్థాయి లోనే ఘనత వహించిన ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగిందన్నారు.అట్లాగే మేలిమి బంగారం లాంటి విద్యార్థులను తీర్చి దిద్దడంలో అతని కృషి ఎంతగానో ఉందన్నారు.అంతేకాకుండా ఉత్తమ ఫలితాలను అందిస్తున్న నిరంజన్ కు పదోన్నతితో కూడిన అదనపు బాధ్యతగా మండల విద్యా శాఖాధికారిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ మునుముందు ఉన్నత పదవులను అధిరోదించాలని కొనియాడారు.అనంతరం నిరంజన్ కు సన్మానం చేయడం జరిగిందని సంస్థ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు,సీతారాం ధూళిపాళ తెలిపారు.ఈ కార్యక్రమంలో దిలీప్ కక్కడ్,కుంబగళ్ళ ధనరాజ్,హరి హరనాథ్ రెడ్డి,భాను చందర్,ప్రవీణ్,షేక్ ఆరిఫ్,సుబ్రమణ్యం,కామేశ్వర్ రావు,ముక్తేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# యూసిసీఆర్ఎల్ (యంఎల్) ఓపీడీఆర్ భూదాన్ కమిటీ ముసుగులో నిరుపేదల నుంచి మూడు కోట్ల రూపాయలు వసూళ్ళు చేసిన ముఠా

**- నకిలీ పట్టాలు, అక్రమ కేటాయింపులుగా గుర్తించిన భూదాన్ యజ్ఞ బోర్డు స్టాండర్డ్ కౌన్సిల్**

**- వెలుగుమట్ల భూ వివాదంకు సంబంధించి ఇప్పటికి 19 కేసులు నమోదు, తొమ్మిది మంది అరెస్ట్**

**- భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంది**

ఖమ్మం, నేటి శుభోదయ :::యూసిసీఆర్ఎల్ (యంఎల్) ఓపీడీఆర్ భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారంతో వెలుగుమట్ల నిరుపేద బాధితుల నుంచి మూడు కోట్ల రూపాయలు వసూళ్ళు చేసిమోసం చేశారని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు తెలిపారు. భూదాన్ యజ్ఞ బోర్డు లెర్నిడ్ స్టాండింగ్ కౌన్సిల్ సమగ్ర విచారణలో నకిలీ పత్రాలు, అక్రమ కేటాయింపులుగా వెలుగు చూశాయని తెలిపారు. ఇప్పటికే 19 కేసుల్లో 21 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి 9 మందిని అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు కొనసాగు తున్నాయని అన్నారు. ఆయా కేసుల్లోని నిందితులంతా ఒక గ్యాంగ్ గా ఏర్పడి తాము ఓపీడీఆర్ భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారం చేసుకొని అమాయక ప్రజలను ప్రేరేపించి, వారికి ఆశపెట్టి, భూదాన్ భూముల్లో ఇంటి స్థలాలు ఏర్పాటు చేస్తామని నిరుపేద బాధితుల ఒక్కొ క్కరి నుంచి రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు వసూళ్లు చేశారని చెప్పారు. నిందితులు చర్యలవల్ల అనేక మంది పేదలు నిలువునా మోసపోయారని, భూదాన్ కాలనీ సభ్యుల నుంచి వసూల్ చేసిన డబ్బును వారి స్వప్రయోజనాలకు వాడుకుని, ప్రశ్నించిన వారికి భూదాన్ పట్టాలు, హైకోర్టు ఆర్డర్స్ ఉన్నాయని నమ్మబలికారని ఆయన పేర్కొన్నారు. ఈ ముఠా సభ్యులపై గతంలో సుమారు15 కేసులు నమోదు అయినట్టు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు క్షేత్రస్థాయిలో కొనసాగుతోందని, ఎవరైనా బాధితులు మోస పోయినట్లయితే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని , బాధితుల నుంచి దోచుకున్న డబ్బును నిందితుల నుండి రికవరీ చేసి తిరిగి భాదితులకు అప్పగిస్తామని అన్నారు. భూదాన్ భూముల్లో అర్హులైన నిరుపేదలకు స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం ఖానాపూర్ హవేలీ పోలీస్ స్టేషన్ తో పాటు సత్తుపల్లి, కొణిజర్ల పోలీస్ స్టేషన్ కూడా కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.

## - అరెస్ట్ అయిన నిందుతులు

కొప్పెర వెంకన్న 42 సం,, నామవరం(వి), మోతె(ఎం), సూర్యాపేట. కొట్టే బసు, 39 సం,, వెలుగుమట్ల ఖమ్మం. ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామం. సంపంగి వెంకటాచలం 43 సం,, గోపాలపురం ఖానపురం. బల్లి శ్రీనివాసరావు, 45సం, వినోభా నవోదయ కాలనీ బుర్దా రాఘవపురం ఏన్కూరు మండలం. తాళ్లూరి కృష్ణ 50 సం,, కవిరాజునగర్, వినోభా నవోదయ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం. ముదిగ అలియాస్ బుడిగె రాములు వెలుగుమట్ల ఖమ్మం అర్బన్. మంకిడి లింగరాజు అలియాస్ ఇంకిడి లింగ రాజు 66సం,, లచ్చగూడెం (గ్రామం), ఏన్కూరు మండలం, ప్రస్తుతం వినోభా నవోదయ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం. రాచకొండ నరసింహా చారి అలియాస్ చారి సహకారనగర్, భూదాన్ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం. దండా లింగయ్య 50సం,,బోసు బొమ్మ సెంటర్ ఖమ్మం లను అరెస్ట్ చేశారు.

# - విద్యాశాఖలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**- పాఠశాలలోని పాత సామాగ్రిని పూర్తి స్థాయిలో తొలగించాలి**

**- 10వ తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి**

**- పరీక్షల గ్యాప్ లో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహణ**

**- హై స్కూల్ హెడ్ మాస్టర్, ఎం.ఈ.ఓ. లతో విద్యా శాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**






ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యాశాఖలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైస్కూల్ హెడ్ మాస్టర్లు, ఎం.ఈ.ఓ. లతో విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత అధికంగా ప్రాథమిక విద్యపై ఫోకస్ పెట్టడం జరిగిందన్నారు. విద్యాశాఖ పని తీరులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల ప్రణాళిక కట్టుదిట్టంగా నిర్వహించడంతో పాటు, రాబోయే 10వ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ ప్రధాన అంశంగా చేపట్టామని, ప్రతి పాఠశాలలో పనికి రాకుండా ఉన్న పాత సామాగ్రి, కంప్యూటర్, రిజిస్టర్ లు డిస్పోజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా 70 లక్షల రూపాయలు ప్రభుత్వ పాఠశాలలకు నిధులు అందిస్తున్నామని, ఆ నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ పాఠశాలలో అవసరమైన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి పాఠశాలలో ఫైల్ నిర్వహణ చాలా క్లీన్ గా ఉండాలన్నారు. టాయిలెట్ లలో ఎటువంటి సమస్యలు ఉన్నా స్థానిక సంస్థల అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలకు ఉన్న సామాగ్రి, ఆస్తుల వివరాలు సంక్షిప్తంగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరిగే 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. ప్రతి పరీక్ష మధ్య ఉన్న గ్యాప్ లో ఉపాధ్యాయులు విద్యార్థులకు తోడుగా ఉంటూ ఒత్తిడి తగ్గించాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించడం వల్ల పిల్లల కెరీయర్ కు మంచి ఫౌండేషన్ ఉంటుందని అన్నారు.విద్యార్థులు వీక్ గా ఉన్న సబ్జెక్టుల్లో ముఖ్యమైన పాఠ్యాంశాలు అనేకసార్లు ప్రాక్టీస్ చేసే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, విద్యార్థి ఒత్తిడితో ఉంటే వచ్చింది కూడా రాయలేకపోతారని, ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చూడాలని కలెక్టర్ అన్నారు. పరీక్ష రాసిన తర్వాత దాని గురించి అనవసరపు చర్చలు పెట్టకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సరిగ్గా నిర్వహించేందుకు స్టాఫ్ అటెండెన్స్ చాలా కీలకమని, 90 శాతం ఉపాధ్యాయుల హాజరు ఉన్న పాఠశాలలు మంచి ప్రోగ్రెస్ కనబరిచాయని అన్నారు. స్టాఫ్ రెగ్యులర్ గా వస్తే విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు ఆటోమేటిక్ గా పెరుగుతాయని అన్నారు. ఉపాధ్యాయులు లీవ్ తీసుకోకుండా పాఠశాల విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఎటువంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.99 రోజుల కార్యాచరణ ముగిసే నాటికి జిల్లాలో 100 శాతం విద్యార్థులకు ఆధార్, అపార్ నెంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను సంబంధిత హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ద్వారా ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగయ్యాయని, రాబోయే సంవత్సరంలో ఉన్నత తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ పరిధిలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శవంతంగా నిలిచేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం హాజరు తక్కువగా ఉన్న పాఠశాలల వారిగా కారణాలు తెలుసు కుంటూ భవిష్యత్తులో మెరుగ్గా పని తీరు చూపించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఈఓ చైతన్య జైనీ,విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**- 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు**

**- కొణిజర్ల మండలం పల్లిపాడు బస్ స్టేజీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం, కొణిజర్ల , నేటి శుభోదయ ::: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ బాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేసి విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కొణిజర్ల మండలం పల్లిపాడు బస్ స్టేజి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా బోధనను గమనించారు. నాలుగు, ఐదవ తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్దపెట్టి భోదన చేయాలన్నారు. ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ ను యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. మొదటి దశతో పాటు రెండవ దశ పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల తహసీల్దారు అరుణ, సిఎంఓ ప్రవీణ్ కుమార్, హెడ్ మాస్టర్ లు, సంబంధిత టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు గా డాక్టర్ కాపా మురళి కృష్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా డాక్టర్ కాపా మురళి కృష్ణ కు నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు గా నియమించిన తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డికి, నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి ,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్, మట్టా రాగమయి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ లకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పటిష్ట పరచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా పాటు పడతానని,కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, కిషన్ లు పాల్గొన్నారు.

## - అడ్డగోలుగా, యదేచ్ఛగా మట్టి త్రవ్వకాలు

**- పట్టించుకోని రెవెన్యూ , మైనింగ్, పోలీసు అధికారులు**





ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామ శివారు నందు, రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామ శివారు పరిధిలో గల కట్టబోడు రెండు మండలాలు మూడు గ్రామాలకు సరిహద్దులలో ఉంది . తనికెళ్ల గ్రామ పరిధిలోగల సర్వేనెంబర్ 248 పట్టా భూమిని ఆనుకొని రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం సర్వేనెంబర్ 189 అసైన్ పట్టాభూమి, కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామం యొక్క సర్వేనెంబర్ 1 8 6 అసైన్డ్ భూమి ఉంది . ఈ భూములకు కొంతమంది రైతులకు అసైన్డ్ పట్టాలు కలవు కానీ మట్టి మాఫియా దారులు రైతులు యొక్క ఎటువంటి అనుమతి లేకుండా రైతులను బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తూ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మా వెనక పెద్ద వాళ్ళు ఉన్నారు. మీరు మమ్మల్ని ఏమి చేయలేరు అని వారి యొక్క అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్నారు. జెసిబి లతో పాటు 50 ట్రాక్టర్ల ద్వారా రోజుకి కొన్ని వందల ట్రిప్పులు మట్టి తోలకాలు జరుపుతున్నారు. ఈ విషయం గురించి పోలీసు అధికారులకు, మైనింగ్ అధికారులకు సమాచారం ఇచ్చిన వారి నుండి ఎటువంటి స్పందన రావడం లేదు అని ఆ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వారిపై చట్టరీత్యా చర్య తీసుకొనగలరని మైనింగ్ పోలీసు వారిని కోరుతున్నారు.

# మహిళలు విద్యావంతులైతే

**ఆ కుటుంబం, ఆ సమాజం అభివృద్ధి చెందుతుంది :**

**ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహిళలు విద్యా వంతులు అయితే ఆ కుటుంబం, ఆ సమాజం అభివృద్ధి చెందుతోందని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. పిఆర్టీయు జిల్లా కార్యాలయంలో పి ఆర్ పి ఏ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతే ఆ కుటుంబం ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని, మంచి విలువలు కలిగిన వ్యక్తులు తయారవుతారని మహిళలు అని రంగాల్లో పాల్గొని దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా సమాజంలో మంచి విలువలు కలిగిన వ్యక్తులు తయారవ్వటానికి ఉపాధ్యాయులుగా మీరు పోషించిన పాత్ర మరువలేనిదని, వెలగట్టలేనిదని ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన మహిళా విశ్రాంత ఉద్యోగులకు జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వారు పని చేసిన కాలంలో అనుభవాలను, సాధించిన విజయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం మధు, కే వెంకట నరసయ్య, జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వై వి), పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు , పి కొండలరావు, ఆర్ సుమతి , టీ జయమ్మ , కనకదుర్గ, కస్తూరి , సంపూర్ణ, విజయశ్రీ , ఎం సీతారామయ్య, ఎస్ లక్ష్మణరావు , కొత్త శ్రీనివాసరావు, వి జగన్ మోహన్ రావు, గురవయ్య, జి వీరయ్య, ఎంఏ హమీద్, యోహాన్, ఎస్ చంద్రశేఖర్, కే పురుషోత్తమరావు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



# పరీక్షా సామాగ్రి అందజేసిన

**పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్**



ఖమ్మం, ముదిగొండ, నేటి శుభోదయ ::: ముదిగొండ మండల పరిధిలోని పమ్మి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి ని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షసామాగ్రిని పదవతరగతి విద్యార్థులకు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యారంగంలో పాఠశాలలకు వసతుల కల్పన, ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్, బ్రహ్మం, మీరావలి, నిర్మల, నరేష్ పాల్గొన్నారు.

## వేసవిలోనూ నిరంతరాయ విద్యుత్

## బాలానగర్‌లో టీజీఎస్‌పీడీసీఎల్ ముందస్తు చర్యలు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి మార్చ్ 07, 2026. :భానుడి భగభగలు మొదలవ్వకముందే నగరంలో విద్యుత్ కష్టాలు తీర్చేందుకు టీజీస్పడీసీల్ నడుం బిగించింది. వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించింది. బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టేందుకు ఐడీపీఎల్ ఏఈ (ఆపరేషన్స్) మహ్మద్ అక్బర్ నేతృత్వంలోని బృందం ఇటీవల విస్తృత గ్రౌండ్ సర్వే నిర్వహించింది. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సాంకేతిక మార్పులు చేపట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు సాగాయి. వేసవిలో ఏసీలు, కూలర్ల వినియోగం పెరగడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి ఫ్యూజులు పోవడం, వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. వీటిని నివారించడానికి విద్యుత్ శాఖ 'లోడ్ బైఫురకేషన్' (రాఘుస ఎఆటబతీఘ్ఆశీఅ) వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఒకే ఫీడర్‌పై ఉన్న అదనపు భారాన్ని తగ్గించడం, పాత వైరింగ్ స్థానంలో అత్యాధునిక 'బంచ్ కేబుల్స్' ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ అక్బర్ మాట్లాడుతూ, "వేసవిలో వచ్చే ఈదురు గాలులు, అధిక వేడి వల్ల షార్ట్ సర్క్యూట్లు జరగకుండా ఈ కొత్త కేబులింగ్ వ్యవస్థ రక్షణగా ఉంటుంది. ప్రతి ఇంటికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును అందించడమే మా ప్రాధాన్యత," అని అక్బర్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఆధునీకరణ పనుల పట్ల స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వోల్టేజ్ హెచ్చుతగ్గులు తగ్గి, విలువైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు పాడవకుండా ఉంటాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# బుల్డోజర్ సర్కార్ ను గద్దె దించుదాం : పువ్వాడ వెలుగుమట్ల

# భూదాన్ బాధితులకు అండగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: బుల్డోజర్ సర్కార్ ను గద్దె దించే వరకు పెదల పక్షాణే క్షేత స్థాయిలో ఉద్యమిస్తామని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఆశ్రయం పొందుతున్న వెలుగుమట్ల భూదాన్ బాధితులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం పునరావాస కేంద్రం నుండి బాధితులను వెళ్లగొట్టే ప్రయత్నాలు చేస్తోందని తీవ్రంగా ఆక్షేపించారు. నిరుపేదలు కట్టుకున్న గూడును కూల్చివేసి రోడ్డున పడేసిన ప్రభుత్వం ఇప్పుడు పునరావాస కేంద్రం నుంచి కూడా వారిని తరిమేయాలని కుట్ర పన్నుతోందని ఆయన మండిపడ్డారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పునరావాస కేంద్రం నుండి బయటికి వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు భోజన ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హెల్త్ చెకప్ క్యాంప్ ద్వారా బాధితులకు అవసరమైన విలువైన మందులను అందజేశారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి బాధితులకు స్వయంగా భోజనాలను వడ్డించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బిఆర్ ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా న్యాయస్థానంలో పోరాడేందుకు ప్రత్యేక లీగల్ సెల్ కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు కోల్పోయిన జాగాలోనే వారికి 100 గజాల స్థలం, 5లక్షల రూపాయలు ఇచ్చి పక్కా ఇళ్ళు కట్టించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడానికి ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు నిరుపేదల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని





హెచ్చరించారు. ప్రభుత్వం బాధితులను విడగొట్టేందుకు చేస్తున్న కుట్రలకు బలి కావద్దని బాధితులను కోరారు. ప్రభుత్వం న్యాయం చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మమత సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్, బిఆర్ ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జే సి కృష్ణ, ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, దండా జ్యోతి రెడ్డి, కూరాకుల వలరాజు, తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు కొల్లు పద్మ, నాయకులు బోజెండ్ల రామ్మోహన్, దడాల రఘు, కొప్పెర నరసింహారావు, లీగల్ సెల్ అడ్వకేట్ మేకల సుగుణరావు, యూత్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్, మాటేటి కిరణ్, ఎస్ టి సెల్ అధ్యక్షులు వాంకుడోత్ సురేష్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, ప్రచార కార్యదర్శి షకీనా, మాధవి, ఆరెంపుల వీరభద్రం, మోహన్, వీరేందర్ గౌడ్, రాధాకృష్ణ, ఉస్మాన్, వెంకట్, సతీష్, రమేష్, కోటి, బుజ్జి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు.

**ఎంపీఓ ఉష కిరణ్ సర్టిఫికెట్స్ అందజేత.**

**నెర్రెపల్లి ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 7:ఇబ్రహీంపట్నం మండల పరిధిలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ లకువార్డ్ మెంబర్లకు శిక్షణ తరగతులునిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు ఇచ్చిన ఎంపీఓ ఉష కిరణ్ ట్రైనింగ్ ఆఫీసర్లు రాజ్ కుమార్. పారహన్. సూరి బాబు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న నెర్రెపల్లి గ్రామ ఉపసర్పంచ్ వెలుగ వేణుగోపాల్ రెడ్డి అలాగే వార్డ్ మెంబర్లు పద్మ అరుణ్. అఖిల. నరసింహ. శ్రీధర్. బాలరాజ్ పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం.

**--సమాజంలో స్త్రీలకు ప్రాధాన్యత .**



ఏన్కూరు,( నేటి శుభోదయ):: ఏన్కూరు గురుకుల విద్యాలయంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళ ఉపాధ్యాయులను శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేము రాజు మాట్లాడుతూ.... సమాజ నిర్మాణంలో మహిళలదే కీలక పాత్ర అని అన్నారు. వేదాల్లో మహిళలను దేవతలతో పోల్చడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. స్త్రీల అక్షరాస్యతా శాతం ఉన్న దేశాలు మాత్రమే అభివృద్ధి చెదుతున్నాయని ఉదహరించారు. నేడు సమాజం లో స్త్రీ లు అన్ని రంగాల్లో రానిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ శ్రీనివాస్, సునీల్, ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా,మండల,పట్టణ, గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ,మండల, పట్టణ , గ్రామ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఐ సి సి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏ ఐ సి సి కార్యదర్శులు సచిన్ సావంత్, పెరుమాళ్ విశ్వనాథన్ ల సూచనల మేరకు జిల్లా లోని మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి లతో సంప్రదించి మార్చి 15 వ తేదీ లోపు జిల్లా కమిటీలను, మండల అధ్యక్షులను, మార్చి 25 వ తేదీ లోపు మండల, పట్టణ కమిటీలను, ఏప్రిల్ 30 వ తేదీ లోపు గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు, పట్టణ, గ్రామ వార్డ్ అధ్యక్షులు, ప్రతి బూత్ కి బూత్ లెవెల్ ఏజెంట్లను ఇద్దరి చొప్పున ఏర్పాటు చేస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. అదే విధంగా ఈ కమిటీల ఏర్పాటు తర్వాత శిక్షణా తరగతుల కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: విద్యారంగంలో పాఠశాలల అభివృద్ధికి, ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత అందిస్తున్న పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని పెద్దమునగాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రి ని సర్పంచ్ దేగల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సుంకరరాధాకృష్ణలతో కలసి తాము అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పరీక్షల సామాగ్రి పంపిణీ కార్యక్రమం లో గ్రామపెద్దలు అచ్చనశ్రీనివాసరావు, నల్లమోతు నర్సింహారావు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, నీలోఫర్, రామారావు, విజయనిర్మల, రాధారాణి, పద్మ, అనిల్, రాంబాబు, కృష్ణ, అరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలి..

**ఇప్పటికే నిత్యావసర సరుకుల భారంతో ప్రజలు సతమతం**

**సీపీఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్**



సదాశివపేట మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు ఉపసంహరించుకోవాలని, ఇప్పటికే అనేక రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు మోయలేని భారాలు మోస్తున్నారని సీపీఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇరాన్ అమెరికా, ఇజ్రాయెల్ దాడి, రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై శాపంగా మారిందన్నారు. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైంది. ఆ భారాన్ని నేడు ప్రజలపై నెట్టడం ఘోరం. అన్నారు ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు పెద్ద దెబ్బ అన్నారు. వంట గ్యాస్ మీద 60, వాణిజ్య సిలిండర్ మీద 115 పెంచడం అన్యాయమన్నారు. ఉపాధి కోసం తోపుడు బళ్ళు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుంటున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. మన దేశానికి అత్యంత చవకగా చమురు, గ్యాస్ సరఫరా చేస్తున్న దేశాలు రష్యా, ఇరాన్ దేశాలు అన్నారు. దశాబ్దాలుగా ఈ దేశాలు మిత్ర దేశాలుగా ఉన్నాయన్నారు. అన్ని విధాల ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## కుట్టు శిక్షణ కేంద్రంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



మంథని, మార్చి- 07 నేటి శుభోదయ: మహిళ దినోత్సవ వేడుకలను మంథని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు ఏర్పాటు చేయబడిన కుట్టుమిషన్ శిక్షణ సెంటర్లో మహిళా దినోత్సవ వేడుకలనుకేక్ కట్ చేసి మహిళ మణులను శాలువాలతో సత్కరించి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిధిగా మంథని మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ నూకల కమల్ దంపతులు పాల్గొని మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు ఐతుసితార, ట్రైనర్ శ్రీమతి, కుట్టు మిషన్ శిక్షణ పొందే మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సాంఘిక సంక్షేమ అధికారికి గాయాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాకు చెందిన సత్తుపల్లి ఏఎస్ ఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ అధికారి టి. బాలకృష్ణ (44) శనివారం తనికెళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అధికారిక విధి నిర్వహణలో వైరాకు వెళుతుండగా, డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్, డిసిహెచ్ఎస్ సంఘటనా స్థలానికి చేరుకుని, ఆయనను స్వయంగా వైరా ఏరియా ఆసుపత్రికి తరలించి, తక్షణ వైద్య చికిత్స అందించారు.

## ప్రజయ్ వాటర్ ఫ్రంట్ కాలనీల సమస్యలపై

## మున్సిపాలిటీ కమిషనర్, చైర్ పర్సన్ లకు వినతులు



శామీర్‌పేట్, మార్చి 7:అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మురహరిపల్లి గ్రామ సమీపంలోని ప్రజయ్ వాటర్ ఫ్రంట్ సిటీ ఫేజ్1, ఫేజ్2 కాలనీలలో మౌలిక వసతుల కొరతతో పాటు భద్రతా సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ యూసుఫ్ బాబా ఆధ్వర్యంలో కాలనీ ప్రతినిధులు అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. చంద్రశేఖర్, చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డిలకు వినతిపత్రాలు సమర్పించారు. కాలనీలో వీధి దీపాల కొరత కారణంగా రాత్రి వేళల్లో రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయని నివాసితులు తెలిపారు. ప్రధాన రహదారి నుంచి కాలనీ ప్రవేశద్వారం వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకొని 3 నుంచి 4 బోర్‌వెల్లు త్రవ్వించాలని విజ్ఞప్తి చేశారు. 2018లో నిర్మించిన అంతర్గత రహదారులు ప్రస్తుతం దెబ్బతిన్నందున వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే కాలనీలో కోతులు, వీధి కుక్కల బెడదతో నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కోతులు చెట్లు, తోటలను ధ్వంసం చేస్తుండటంతో పాటు ప్రజల భద్రతకు ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. వీధి దీపాల నిర్వహణను మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవడంతో పాటు భద్రతా దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇక ప్రజయ్ వాటర్ ఫ్రంట్ సిటీ ఫేజ్1, ఫేజ్2 కాలనీలు ప్రస్తుతం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండగా, ఆ స్టేషన్ కాలనీకి సుమారు 16 కిలోమీటర్ల దూరంలో ఉందని పేర్కొన్నారు. కాలనీలకు సమీపంలోనే ఉన్న జీనోమ్ వ్యాలీ (తుర్కపల్లి) పోలీస్ స్టేషన్ పరిధిలోకి ఈ కాలనీలను మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ యూసుఫ్ బాబా మాట్లాడుతూ కాలనీవాసుల సమస్యలను మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లామని, అధికారులు స్పందించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజయ్ వాటర్ ఫ్రంట్ సిటీ రిజిస్టర్డ్ సొసైటీ అధ్యక్షుడు నల్లి సంజీవయ్య, కాలనీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె. రవీందర్, కార్యదర్శి ఎస్. బోస్ తదితరులు పాల్గొన్నారు. 7ఎస్ ఎమ్ పి టీ 5 కౌన్సిలర్ యూసుఫ్ బాబా ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కే. చంద్రశేఖర్, చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి లకు వినతిపత్రాన్ని అందిస్తున్న కాలనీవాసులు.

## ఘనంగా దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

**కీ.శే. పానుగంటి సత్యం జ్ఞాపకార్థం 566 మార్కులు సాధించిన ఎస్.కే.నాసియా కి రూ.5000/- అందజేత**



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- దమ్మపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ హాజరయి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచిన వారిని ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని , సర్పంచ్ పగడాల రమాదేవి ని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులకి చదువుకోవడం వలన జీవితం, ఆర్థిక పరిస్థితి, ఆత్మ విశ్వాసం, వ్యక్తిత్వం, పట్టుదల, సరైన నిర్ణయం తీసుకోవడానికి, ఉపాధి కలగడానికి, ఎవరి మీద ఆధారపడకుండా చదవడం, వ్రాయడం, ప్రశ్నించడం, సమాధానం చెప్పడానికి, హోదా, కీర్తి రావడానికి దోహద పడుతుంది అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు, పి.ఎం శ్రీ లో భాగంగా టూర్ లకు విద్యార్థులను తీసుకెళ్ళడం, కంప్యూటర్, డిజిటల్ క్లాస్, యోగా, కరాటే, క్రీడలు తదితర వాటిల్లో విద్యార్థుల కోసం చేస్తున్న వాటి గురించి వివరించి చెప్పారు, పాఠశాలకి సహకరిస్తూ ప్రతి పని అడగగానే చేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని కొనియాడారు. ఈ సందర్భంగా వారంలో ఒక రోజు ఉపాధ్యాయ సిబ్బంది యూనిఫామ్ మాదిరి ధరించి రాష్ట్రంలో మన దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాల ఆదర్శంగా నిలవాలి అనగా పిల్లలు కరతాళ ధ్వనులు చేశారు. పంచాయతీ 6 వ వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ తండ్రి దమ్మపేట మాజీ ఎంపీపీ, సర్పంచ్ కీ.శే పానుగంటి సత్యం జ్ఞాపకార్థం గత సంవత్సరం పదోవ తరగతి ఫలితాల్లో 566 మార్కులు సాధించి, ఐ.ఐ.ఐ.టి సీటు సాధించిన ఎస్.కే నాసియా తల్లి తండ్రులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానిస్తున్న సందర్భంలో నగదును అందజేశారు, విద్యను ప్రోత్సహించడానికి గాను ప్రతీ సంవత్సరం ఇదే మాదిరి ప్రతి సంవత్సరం దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పదోవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు ప్రోత్సాహం అందిస్తాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ జగపతి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి చిట్టిబాబు, కేవీ సత్యనారాయణ, పాకనాటి శ్రీను, ఎస్.కే గోరె, ఎస్.కే రహీం, తాళ్ళ శంకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లి తండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజయ్ వాటర్ ఫ్రంట్ సిటీ కాలనీలో కోతులుకుక్కల బెడదడ మౌలిక వసతులు కల్పించాలని నివాసితుల విజ్ఞప్తి



శామీర్‌పేట్, మార్చి 7:శామీర్‌పేట్ మండలంలోని మురహరిపల్లి గ్రామ సమీపంలో ఉన్న ప్రజయ్ వాటర్ ఫ్రంట్ సిటీ ఫేజ్1 కాలనీలో కోతులు, వీధి కుక్కల బెడదతో పాటు పలు మౌలిక వసతుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కాలనీ నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ యూసుఫ్ బాబా ఆధ్వర్యంలో కాలనీ సొసైటీ అధ్యక్షుడు నల్లా సంజీవయ్య తో కలిసి అలియాబాద్ మున్సిపాలిటీ కమిషనర్, చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు.సుమారు 72 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ కాలనీలో దాదాపు 900 ఇళ్లు ఉండగా, వీధి కుక్కలు మరియు కోతులు నివాసితులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలిపారు. కోతులు చెట్లు, తోటలను ధ్వంసం చేస్తుండగా, ప్రజల భద్రతకు ముప్పుగా మారాయని పేర్కొన్నారు. ఈ విషయమై మేడ్చల్ జిల్లా అటవీ అధికారి స్థానిక సంస్థలను సంప్రదించాలని సూచించినట్లు వెల్లడించారు.అలాగే కాలనీలో ఉన్న వీధి దీపాల నిర్వహణను మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలని, భద్రతా దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీ అభివృద్ధి సంస్థ శాశ్వత నీటి వనరులు కల్పించకపోవడంతో నివాసితులు స్వచ్ఛందంగా నిధులు సమీకరించి మిషన్ భగీరథ నీటి కనెక్షన్ ఏర్పాటు చేసుకున్నప్పటికీ వేసవిలో నీటి సరఫరా సరిపోవడం లేదని తెలిపారు. అందువల్ల కాలనీలో భూగర్భ జల వనరుల కోసం బోర్‌వెల్లు త్రవ్వించాలని కోరారు.ఈ సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించి కాలనీ నివాసితులకు మౌలిక వసతులు కల్పించాలని సొసైటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## చర్చిల నిర్మాణాల కోసం నిధులుమంజూరు చేయించాలని వినతి




మంథని, మార్చి -07 నేటి శుభోదయ : చర్చిల అభివృద్ధికి ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో మాట్లాడి నిధులు మంజూరు చేయించాలని ఎం.సీ.పీ.ఎఫ్ కమిటీ అధ్యక్షుడు ఐతు డేవిడ్ కు శనివారం మంథని, కమాన్పూర్ పాస్టర్లు వినతి పత్రం అందజేశారు. మంథని కానిస్టిట్యుయెన్సీ పాస్టర్స్ ఫెలోసియస్ కమిటీ అధ్యక్షుడు ఐతు డేవిడ్ మాట్లాడుతూ.....రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో క్రైస్తవ మైనార్టీలకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. క్రిస్టియన్ మైనారిటీల కోసం మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని డివిజన్ కు దాదాపు రూ. 1.95కోట్లు, కాటారం సబూ డివిజన్ కోసం రూ. 2.55 కోట్లు నిధులను ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు తో మాట్లాడి చర్చిల నిర్మాణాలకు సంబంధించిన నిధుల కోసం శాయశక్తులా కృషి చేస్తానని పాస్టర్స్ కు డేవిడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు అర్ముల్ల ఎలీషా, అబ్రహం, జాన్ పాల్ పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్‌బీఎస్ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

**కుటుంబ పెద్ద మరణిస్తే రూ.20 వేల సహాయం**

**ఎన్ ఎ బి ఎఫ్ పై విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ సూచన.**




సంగారెడ్డి, మార్చి 07 నేటి శుభోదయ ప్రతినిధి :పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్ఎఫ్‌బీఎస్) పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వివరించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు, అవగాహన కార్యక్రమాలు, ప్రచార వాహనాల ద్వారా పథకం వివరాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ పథకం కింద కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తి మరణించినప్పుడు కుటుంబానికి ఒకసారి మాత్రమే రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేస్తారు. కుటుంబం బిలో పావర్టీ లైన్ (బీపీఎల్) కేటగిరీకి చెందినదై ఉండాలి. మరణించిన వ్యక్తి వయస్సు 18 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉండాలి. సహజ మరణం గానీ, ప్రమాదవశాత్తు మరణం గానీ జరిగినా ఈ పథకం వర్తిస్తుంది. ఈ ఆర్థిక సహాయం కుటుంబంలోని భార్య లేదా భర్త, చిన్న పిల్లలు, ఆధారపడిన తల్లిదండ్రులకు అందుతుంది. ఎంఆర్‌వో/తహసీల్దార్ కార్యాలయం ద్వారా దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులు అనుమతి ఇస్తారు. పథకం కోసం దరఖాస్తు చేసుకునే వారు మరణ ధ్రువీకరణ పత్రం, మరణించిన వ్యక్తి మరియు దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, బీపీఎల్ లేదా రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన పేద కుటుంబాలకు ఈ పథకం గురించి అవగాహన కల్పించి వారికి ఆర్థిక సహాయం అందేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణాపై కఠిన చర్యలు: పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.

**జిల్లాలో వాల్టా చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలి.**

**అక్రమ రవాణా వాహనాలపై మోటార్ వాహనాల చట్టం కింద కేసులు నమోదు చేయాలి.**



సంగారెడ్డి, మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి :జిల్లాలో అక్రమంగా ఇసుక, కంకర, గ్రావెల్ రవాణాను కట్టుదిట్టంగా నియంత్రించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. వాల్టా చట్టంతో పాటు మోటార్ వాహనాల చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు.శనివారం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్, భూగర్భజల శాఖ అధికారులతో అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణా నివారణపై చర్చించారు. జిల్లాలో వాల్టా చట్టం అమలు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అవగాహన, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, ఎస్ఐఆర్ నమోదు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లాలో ఇసుక, కంకర అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమ రవాణాలో పాల్గొనే వాహనాలను సీజ్ చేసి మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ఫిల్టర్ సాండ్ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సహజ ఇసుకకు బదులుగా కృత్రిమంగా ఇసుక తయారు చేసి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఇసుకను నిర్ణీత ధరలకే అందిస్తోందని, దీనిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నారాయణఖేడ్, జోగిపేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ల ద్వారా ఇసుకను నిర్ణీత ధరలలో అందిస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జిల్లాలో ఇసుక కొరత లేదని స్పష్టం చేసిన కలెక్టర్, కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణాలకు అవసరమైన ఇసుక, గ్రావెల్ వినియోగానికి తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు.మొరం, గ్రావెల్ తవ్వకాలపై సాంకేతికంగా తనిఖీలు నిర్వహించి తవ్వకాల వివరాలు పరిశీలించాలని తెలిపారు. ఇప్పటివరకు నమోదు చేసిన అక్రమ రవాణా కేసుల వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కుల, ఆదాయ, నివాస ధృవపత్రాల జారీ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై మండల, గ్రామ స్థాయిలలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా భూగర్భ శాఖ అధికారి ఎం. రఘుబాబు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## - కేజీబీవీ, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పై పోరాటం టిఎస్ యుటిఎఫ్ - రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల్లో పోరాట కార్యక్రమం




ఖమ్మం, నేటి శుభోదయ ::: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో(కేజీబీవీ), పట్టణ గురుకులాల్లో (యు ఆర్ ఎస్) బోధన బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర పిలుపులో భాగంగా మూడు దశల పోరాట కార్యక్రమానికి సిద్ధం కావాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు రాయబారపు రమేష్, ప్రధాన కార్యదర్శి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో కోరారు. యు ఆర్ ఎస్ కేజీబీవీ సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారం కాక ఉన్నాయని, రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న వేతనాలు సరిగా లేవని, గతంలో అధికారులు ఇచ్చిన హామీలు నెరవేరలేదని, గత సంవత్సరం 29 రోజులు సమ్మె చేసిన సందర్భంలో ఉప ముఖ్యమంత్రి తో జరిగిన చర్చల్లో అంగీకరించిన అంశాలు కూడా ఇప్పటికీ అమలు కాలేదని, సమస్యల పరిష్కారం లో భాగంగా మార్చి9న మధ్యాహ్నం లంచ్ అవర్ లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయాలని, మార్చి 16న జిల్లా కేంద్రాల్లో డివిజన్ కేంద్రాల్లో నిరసన ప్రదర్శన, అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మార్చి 20న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

**కౌన్సిలర్ ఎరుకల స్రవంతి-రమేష్ దంపతులు**





మంథని, మార్చ్ - 07 నేటి శుభోదయ: మంథని నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో అర్హులైన ప్రజలకు అభివృద్ధి, నిధులు,సంక్షేమ ఫలాలు అందించాలని దృఢ సంకల్పంతో తెలంగాణ ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆశీస్సులు, ప్రత్యేకమైన దృష్టితో పేదోడి సొంతింటి కలను నిజం చేయాలనే సంకల్పంతో వారు పని చేస్తున్నారని ఆ కార్యాచరణ భాగంలో మంథని మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు గంగాపురి లో దాసరి సంధ్య మల్లికార్జున్ కు నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంథని మున్సిపాలిటీ నాల్గవ వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి-రమేష్ బాబు దంపతుల ల చేతుల మీదుగా శనివారం నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజా చేశారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ సభ్యులు దాసరి సంధ్య మల్లికార్జున్ కుటుంబ సభ్యులు గంగాపురి యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ లో సైన్స్ అండ్ కల్చరల్ డే వేడుకలు.

**సైన్స్ ఎగ్జిబిషన్ లో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్,పలువురు పోలీసు ఉన్నతాధికారులు,నాయకులు. ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు.**

**ఫోక్సో చట్టం పై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల ప్రదర్శన.**



రాజేంద్రనగర్, మార్చి07 (నేటి శుభోదయ) :రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ ఆధ్వర్యంలో సైన్స్ అండ్ కల్చరల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ జి శరవన్ కుమార్ తెలిపారు. రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం ఆవరణలో జరిగిన ఈ సైన్స్ అండ్ కల్చరల్ డే వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ జి శరవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన దానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ప్రత్యేక ఆహ్వానితులుగా రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్,గ్రేహౌండ్స్ కు చెందిన డీఎస్పీ లు జ్ఞానేశ్వర్,బేగ్,కలీంలతో పాటు రాజేంద్రనగర్ వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ,ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుల్తాన్ అమరేందర్,బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వైస్ శ్రీధర్ లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రాథమిక విద్య అతి ముఖ్యమైనదని గుర్తు చేశారు.ప్రాక్టికల్ విద్యా బోధన చాలా అవసరమన్నారు.ఆదర్శ విద్యాలయకు చెందిన పలువురు విద్యార్థులు చేసిన సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు.




ఫోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన తల్లిదండ్రులను ఆలోచింపజేసిందని గుర్తు చేశారు.చదువుకుంటేనే భవిష్యత్తు ఉందని,విద్యార్థి దశలో విద్యార్థులు చదువు పట్లనే దృష్టి సారించాలన్నారు.చదువుకునే సమయంలో సెల్ ఫోన్లకు,సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు.ఆన్ లైన్ గేముల జోలికి వెళ్లవద్దన్నారు.సెల్ ఫోన్ లో వచ్చే సమాచారాలను ఒకటికి పది సార్లు అధ్యయనం చేసి చెడు వాటికి దూరంగా ఉండాలన్నారు. 150 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్. .రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్లో ప్రాథమిక విద్య చదివిన150 మంది విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్లను,మెడల్స్ ను అందజేశారు.సందర్భంగా విద్యార్థులు చేపట్టిన 32 రకాల డ్యాన్సులు విద్యార్థులను,తల్లిదండ్రులను చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.లుంగీ డాన్స్,పెద్దిరెడ్డి సాంగ్ అందరిని నవ్వించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు జి.కళ్యాణి,ఎం రాంబాబు యాదవ్,ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి,వైస్ ప్రిన్సిపాల్ అఫ్సర్ షహీన్,ఉపాధ్యాయులు లావణ్య,తులసి,రేష్మ తదితరులు పాల్గొన్నారు.




## 48వ డివిజన్లో బైపాస్ విస్తరణ పనులను సమీక్షించిన కమిషనర్ అభిషేక్ అగస్త్య



ఖమ్మం, నేటి శుభోదయ ::: 48వ డివిజన్లో స్థానిక ఎఫ్ సి ఐ గోడౌన్ వద్ద నుంచి ఎం బి గార్డెన్స్ వరకు డ్రైన్ టూ డ్రైన్ బైపాస్ రోడ్ విస్తరణ నిర్మాణ దిశగా 2 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ నిధులను విడుదల చేసి టెండర్ అనుమతులను కూడా ఇవ్వడం జరిగిందని డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామరావు తెలియజేశారు. ఆ పనులను ప్రారంభించే దిశగా శనివారం పున: సమీక్షలో భాగంగా కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆ ప్రాంతాన్ని సందర్శించారు . అధికారులు ఏఈ నాగజ్యోతి, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్, కాంట్రాక్టర్ వెంకటనారాయణలకు తగు సూచనలు, నియమ నిబంధనలను తెలియజేయడం జరిగింది . పూర్తిస్థాయిలో అధికారికంగా ఈ పనులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో శంకుస్థాపన అనంతరం ప్రారంభమవుతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ ఎస్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా శ్రీను, చింటూ, నిరంజన్, రియాజ్ మహేష్, రవీందర్ వీరేందర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో హాజరు నమోదులో పాత విధానాన్ని కొనసాగించడం కార్మికుల సమస్యల పరిష్కరించాలి



సదాశివపేట మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి :మండలంలో అమలవుతున్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో ప్రస్తుతం అమలులో ఉన్న కొత్త హాజరు విధానం కారణంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హాజరు నమోదు చేయడంలో సర్వర్ డౌన్ సమస్యలు, ఐ రీస్ సమస్యలు, ఆధార్ అప్డేట్ లేకపోవడం మొదలగు సమస్యలు ఏర్పడుతున్నాయి. హాజరు నమోదులో ఆలస్యం కారణంగా కూలీలకు రోజు సాయంత్రం నాలుగు గంటల వరకు అవుతుంది. కావున అందరూ కూలీలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. అందువల్ల కార్మికుల సౌకర్యార్థం ముందుగా అమలులో ఉన్న పాత హాజరు విధానాన్ని కొనసాగించాలని మనవి చేస్తున్నాం. పాత విధానం ద్వారా కార్మికులు సులభంగా హాజరు నమోదు చేసుకొని పనులు సక్రమంగా కొనసాగించగలరు. అలాగే కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా పరిశీలించి పరిష్కరించాలని మనవి చేస్తున్నాం..అలాగే ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని 90% నిధులతో కేంద్ర ప్రభుత్వమే నిర్వహించేది, ప్రస్తుత చట్టంలో 60:40 నిష్పత్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని, రాష్ట్రం 40% భరించాలని నిబంధనను ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా భరించాలని మనవి..ఈ కార్యక్రమంలో సర్పంచులు బలరాం అనిత శ్రీనివాస్, గడిలా ఆశి రెడ్డి, కలాలి మోహన్ గౌడ్, నాగులపల్లి విజయలక్ష్మి శివానంద గౌడ్, ఇందూరి భారతమ్మ బాబు, గొల్ల రాములమ్మ లక్ష్మణ్,నవీన్,

## కందుకూరుకు బదిలీ అయిన హెచ్. వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 07:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన హెచ్.వెంకటేశ్వర్లు బదిలీపై అక్కడి నుంచి వెళ్లి కందుకూరు పోలీస్ స్టేషన్‌లో నూతన సీఐగా పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మహేశ్వరం ప్రాంతానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ సిహెచ్.యాదయ్య ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మహేశ్వరం ప్రాంతంలో విధులు నిర్వహించిన సమయంలో ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి శాంతి భద్రతల పరిరక్షణలో మంచి సేవలు అందించారని యాదయ్య ప్రశంసించారు.కందుకూరు ప్రాంతంలో కూడా ప్రజల సహకారంతో చట్టం,శాంతి భద్రతలను కాపాడుతూ మంచి సేవలు అందించాలని సిహెచ్.యాదయ్య ఆకాంక్షించారు

## త్రివేణిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణంలోని స్థానిక విద్యా సంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళా సాధికారత, వారి విజయాలను తలచుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రస్తుతమున్న సమాజం లో మహిళలు అబలలు కాదు సబలలు అని తెలియజేశారు, స్త్రీ లేకపోతే మానవ మనుగడే లేదని,ఆడపిల్లలని ఎదగనివ్వాలని,వారు ఉన్నత ఉద్యోగాలు చేయాలని, డిఫెన్స్ లాంటి రక్షణ రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మన దేశానికి ఎంతో సేవలందించిన మదర్ థెరిసా సావిత్రిబాయి పూలే ,ఝాన్సీ లక్ష్మీబాయి.అలాగే అంతర్జాతీయ స్థాయిలో మన ఖ్యాతిని ఇనుమడింపజేసిన క్రీడాకారులైన పీవీ సింధు మేరీ కోమ్ ల యొక్క విజయాలను స్మరించుకున్నారు అదేవిధంగా ఇక్కడున్న బాలికలంతా కూడా వారి వారికి నచ్చిన రంగాలలో అత్యుత్తమంగా రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ టీం అర్చన ఠాకూర్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న, మహిళా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అలాగే బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ - మహిళా దినోత్సవ వేడుకలు



మంథని, మార్చి-07 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డ్ శ్రీపాద కాలనీ లో సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో డ్రైనేజ్ కాలువలు, బోర్ల మరమ్మతులు, రోడ్లను, పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్, 1 వ వార్డ్ కౌన్సిలర్ కుర్ర లింగయ్య, కాంగ్రెస్ నాయకులు గుండా పాపారావు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా దినోత్సవ వేడుకలు మంథని మున్సిపాలిటీ కార్యాలయములో మహిళా కౌన్సిలర్స్, మహిళా ఉద్యోగులు, మెప్మా ఆర్ పి లు శాలువాలతో సన్మానం చేసి బహుమతులు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్ , మున్సిపల్ కమీషనర్ ఎన్.మనోహర్ , పాలక సభ్యులు కుర్ర లింగయ్య, మద్దికట్ల ప్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైబ్రెరీ రజిత, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి, ఏల్పుల వంశీధర్ , మున్సిపల్ మహిళా సిబ్బంది, మెప్మా ఆర్.పి లు తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నందు అట్టహాసంగా అభ్యాసం ఏ 2026



సదాశివపేట మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి :జీనియస్ స్కూల్ ఎక్సలెన్స్ సదాశివపేట నందు ఈరోజు జరిగిన అభ్యాసం ఏ 2026 కార్యక్రమాన్ని మండల విద్యాధికారి శ్రీ ఎన్ శంకర్ ప్రారంభించారు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం మరియు వినూత్న ఆలోచన ధోరణి పెంపొందించడానికి యాజమాన్యం ఈ కార్యక్రమమును ఏర్పాటు చేసినందుకు ప్రశంసించారు ఎంతటి అన్ని స్టాల్స్ ను సందర్శించి విద్యార్థుల ప్రతిభకు అభినందనలు తెలిపారు అలాగే ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వెంకటేష్ పాల్గొన్నారు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ వాడకాన్ని తగ్గించాలని సైబర్ నేరాల పట్ల కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలని మరియు వినూత్న ఆలోచనలతో గొప్ప ఆవిష్కరణలకు తమ్మున్ని ఉపయోగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగరాజ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ పొందిన నూతన సర్పంచులు

**–శిక్షణ పూర్తయిన సర్పంచులకు సర్టిఫికెట్స్ జారీ చేసిన ప్రభుత్వం**



నేటిశుభోదయ: తలకొండపల్లి :తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలకు పల్లె పాలనతో పాటు పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల స్వర్ణ భారతి ట్రస్ట్ లో నిర్వహిస్తున్న నూతన సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ఇందులో భాగంగా ఈ నెల19 నుంచి సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకు పంచాయతీ అధికారులు ఏర్పాట్లను చేసి జిల్లా కేంద్రంలో సర్పంచులకు ఈ నెల 19 నుంచి రెసిడెన్షియల్ పద్ధతిలో 5 రోజుల పాటు గ్రామాల పరిపాలనపై శిక్షణ ఇవ్వడం జరిగింది.నూతన సర్పంచులకు శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. నూతన సర్పంచులకు శిక్షణ పూర్తయిన సందర్భంగా సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న తలకొండపల్లి మండలంలోని 32 గ్రామాలకు చెందిన సర్పంచులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తూంకుంటలో 'శ్రీ సాయి భవాని బోన్ సెట్టింగ్ సెంటర్' ప్రారంభం



శామీర్‌పేట, మార్చి 7:గ్రేటర్ మల్కాజ్‌గిరి పరిధిలోని తూంకుంటలో ఏర్పాటు చేసిన శ్రీ సాయి భవాని బోన్ సెట్టింగ్ సెంటర్‌ను జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి శనివారం ఘనంగా ప్రారంభించారు. నర్సింహా ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన స్థానిక నాయకులతో



కలిసి రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎముకల గాయాలు, మెలికలు వంటి సమస్యలకు చికిత్స అందించే ఇలాంటి కేంద్రాలు ప్రజలకు అందుబాటులోకి రావడం ఆనందకరమని అన్నారు. ఈ బోన్ సెట్టింగ్ సెంటర్ ద్వారా తూంకుంటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపయోగకరమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా యజమాని నర్సింహాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ బాల్ రాజు గౌడ్, మన్నే బిక్షపతి, టీఆర్ రవీందర్ గౌడ్, మేకల అంజనేయులు, ఆనంద్, బాణాల భూపాల్ రెడ్డి, లింగం గౌడ్, సామల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.7ఎస్ ఎమ్ పి టీ 6 తుంకుంట లో శ్రీ సాయి భవాని బోన్ సెట్టింగ్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ఆర్టిఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి తదితరులు

## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర భవ్య మందిర నిర్మాణ భూమి పూజాపూర్వక శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న: ఎంపీ, ఎమ్మెల్యే

**–శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యే**

నారాయణఖేడ్ మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం రాయిపల్లి రోడ్ లో గల పంచగామ కమాన్ దగ్గరలోని అనంత వెంచర్ నందు వేద పండితులు మాలమంచి మోహన్ జోషి




ఆధ్వర్యంలో శనివారం శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి కారకమలములచే భవ్య శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర భవ్య మందిర నిర్మాణ భూమి పూజాపూర్వక శంకుస్థాపన భూదాన సంకల్ప విశేష పూజ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజ్,ఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, యువ నాయకులు సాగర్ షేట్కర్, వివేకానంద,విజయ్ బుజ్జి కౌన్సిలర్లు, మరియు పట్టణ ముఖ్య నాయకులు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## - స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఘనంగా మహిళ దినోత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మహిళా ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి,



మిఠాయిలు పంచారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రోల్ ఆఫ్ ఉమెన్ అనే అంశంపై ఉపన్యాస పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ ఆకాశంలో సగభాగంగా ఉన్న మహిళలు రాజకీయ, సామాజిక, ఆర్థిక శక్తిగా ఎదగాలని కోరారు. మహిళల ప్రాధాన్యతను తెలియజేసేందుకు తమ పాఠశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందించామని తెలిపారు. మహిళలు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం టిబిఇఎస్ఎస్ ఆధ్వర్యంలో 10.వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిది .:నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నాత పాఠశాలలో శనివారం తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవ సంఘ్ తెలంగాణ రాష్ట్రం టిబిఇఎస్-ఎస్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కొరకు ఎగ్జామ్స్ పాడ్స్ పంపిణి కార్యక్రమంలొ పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవ సంఘ్ తెలంగాణ రాష్ట్రం టిబిఇఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాన్ని విద్యార్థులకోసం ఏర్పాటు చేసినందుకు టిబిఇఎస్ఎస్ సంఘం సభ్యులను ఎమ్మెల్యే అభినందించారుఅలగే ఈ నెల 13న జరిగే 10వ తరగతి రాసే విద్యార్థులు మంచిగా చదువుకొని పరీక్షల్లో మంచి ప్రతిభను కనబరచి ఖేడ్ నియోజకవర్గానికి మంచి పేరును తేవాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిబిఇఎస్-ఎస్ సంఘం సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్ర నగర్,మార్చి07(నేటి శుభోదయ):బడుగు బలహీన వర్గాల ఆడపడుచుల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందించి ఆరాధ దైవంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలవడం ఎంతో పెద్ద మనసు అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.శనివారం గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామ కమ్యూనిటీ హాల్ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అందులో మొత్తం లబ్ధిదారులు 62మందికి మొత్తం విలువ రూ 62లక్షల 7192వేల చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు.కార్యక్రమంలో మండల తహసిల్దార్,సిబ్బంది,స్థానిక నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి దర్శించుకున్న ఖేడ్: మున్సిపల్ వైస్ చైర్మన్, 13. వ వార్డు కౌన్సిలర్

**– ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సాగర్ షేట్కార్**





నారాయణఖేడ్ మార్చి 7 నేటి శుభోదయం ప్రతినిధి :నారాయణఖేడ్ పట్టణంలోని భూమయ్య కాలనీలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఉదయం 9:00 గంటలకు ఖేడ్ పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు: సాగర్ షేట్కార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో పాటు నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, 13.వ వార్డ్ కౌన్సిలర్ వివేకానంద్ మహేంద్రకార్, పెండ్కర్ దీపక్ (ఉపాధ్యాయుడు), సరాఫ్ శ్రీనివాస్ చారి, నాగల్ గిద్ద మండ ల పరిధిలోని ఉట్పల్లి గ్రామానికి చెందిన శ్రీ సాయి డెవలపర్ సంజీవ్ కుమార్ యాదవ్ అన్నదాన స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కాగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ప్రతి శనివారం రాత్రి 8:00 గంటలకు తెలుగు భజన సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## గ్రామాలకు 21.04 కోట్ల ఆర్థిక సంఘం నిధులు విడుదల

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి, మార్చి - 07 నేటి శుభోదయ : పెద్దపల్లి జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీలకు 21 కోట్ల నాలుగు లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న 13 గ్రామీణ మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు 2023-24, 2024-25 సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు 13 జనవరి 2026, 17 ఫిబ్రవరి 2026, 26 ఫిబ్రవరి 2026 తేదీలలో మూడు విడతల్లో మొత్తం ఇప్పటి వరకు దాదాపు 21 కోట్ల 4 లక్షల రూపాయలు విడుదల కావడం జరిగిందని, ఇందులో అన్ టైడ్ గ్రాంట్ 5 కోట్ల 73 లక్షలు, టైడ్ గ్రాండ్ 15 కోట్ల 31 లక్షలు ఉన్నాయని తెలిపారు. అన్ టైడ్ గ్రాంట్ నిధులతో సంబంధిత కరెంట్ బిల్లుల చెల్లింపు, జీతాల చెల్లింపు, ఇతర కార్యాలయ ఖర్చులు ఉంటాయని, టైడ్ గ్రాంట్ నిధులతో అభివృద్ధి పనులకు సంబంధించి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు..

**మహిళల భద్రత, గౌరవం కోసం జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంది..**

**మహిళల భద్రత కోసం జిల్లా భరోసా సెంటర్, షి టీం బృందహాల సేవలను అభినందించిన జిల్లా ఎస్పీ.. పరితోష్ పంకజ్ ఐపిఎస్..**



సంగారెడ్డి జిల్లా మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి: మార్చి-8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గారు. సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం కోసం జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని, మహిళలపై జరిగే నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులకు



సమాచారం అందించాలని సూచించారు. నిర్భయంగా ముందుకు వచ్చినప్పుడే మీకు జరిగిన నేరం తిరిగి పునరావృతం కాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ జిల్లా భరోసా సెంటర్ మరియు షీ-టీమ్స్ ద్వారా మహిళల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. పోక్సో మరియు అత్యాచార కేసులలో సంగారెడ్డి జిల్లా భరోసా సెంటర్ ద్వారా బాధితులకు తక్షణ సహాయం అందిస్తూ కౌన్సిలింగ్, మెడికోలీగల్ సేవలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔజ) ద్వారా షెల్టర్ సదుపాయం కల్పించడంతో పాటు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గడిచిన సంవత్సర కాలంలో జిల్లాలో నమోదైన 281 పోక్సో మరియు అత్యాచార కేసులలో బాధితులకు అన్ని రకాల సేవలు అందించడంతో పాటు బాధితులకు లీగల్ సపోర్ట్ అందించి న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదనలు వినిపించడం ద్వారా 6 మంది నిందితులకు శిక్ష పడేలా చేసినట్లు తెలిపారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను నివారించడానికి మరియు వారిలో అవగాహన పెంపొందించడానికి విద్యాసంస్థలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో డైల్ 100 లేదా జిల్లా షీ-టీం నెంబర్: 8712565672, జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 ను సంప్రదించాలని సూచించారు.

## నేడే ఎచ్.పి.వి. సింగిల్ డోస్ వ్యాక్సిన్ జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి లో ప్రారంభం



మంథని/పెద్దపల్లి,మార్చి-07 నేటి శుభోదయ : రామగుండం జనరల్ ఆసుపత్రి , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మంథని, సుల్తానాబాద్ లలో కూడా ఈ వ్యాక్సిన్ వేస్తారు. 14 సంవత్సరాల బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకోవాలి. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి ) వ్యాక్సిన్ ను 14 ఏళ్లు నిండిన బాలికలు తప్పనిసరిగా వేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ గారు అన్నారు. మార్చి 8, 2026 నాడు హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమము ప్రారంభమగుచున్న సందర్భముగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ హెడ్ కోటర్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ మరియు జనరల్ ఆసుపత్రి రామగుండం, సి.ఎచ్.సి. మంథని, సుల్తానాబాద్ పిల్లల వైద్యు లతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమన్వయ సమావేశమును నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ ( సర్వైకల్ క్యాన్సర్) నుంచి రక్షణ కల్పించే ప్రాథమిక నివారణకు సింగిల్ డోస్ వ్యాక్సిన్ హెచ్ పి వి వ్యాక్సిన్ అని అన్నారు. పెద్ద పల్లి లోని జిల్లా ప్రధాన ఆసుపత్రి యందు మూడు నెలల పాటు ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు సింగిల్ డోస్ హెచ్ పి వి వ్యాక్సిన్ వేస్తారు అని అన్నారు. అలాగే జనరల్ ఆసుపత్రి రామగుండం, సి. ఎచ్. సి. మంథని, సుల్తానాబాద్ ల లో కూడా ఈ వ్యాక్సిన్ వేస్తారు అని అన్నారు. జిల్లాలోని 14 సంవత్సరాల బాలికలు తమ వయస్సు ధృవీకరణ ఐ.డి కార్డ్ తో, పేరెంట్ ను వెంట తీసుకుని రావాలి, పేరెంట్ సమ్మతి తో ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు. ఖాళీ కడుపు తో కాకుండా ఏమైనా తిని రావాలి అని, వ్యాక్సిన్ వేసుకున్నాక అర గంట సమయం డాక్టర్స్ పర్యవేక్షణ లో వేచి ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టివివిపి ఆసుపత్రుల సూపరింటెండ్ డా. శ్రీధర్, ప్రోగ్రాం అధికారులు డా.బి.శ్రీ రాములు, డా.బి.కిరణ్ కుమార్, పెడియాట్రిసియన్ లు డా.రవీందర్, డా. నరేష్, డా. శరత్ కుమార్, డా.శివాణి, స్టాటిస్టికల్ అధికారి సాలమ్మ, విసిసి ఎం అఖిల పాల్గొన్నారు.

## ఉత్తమ మహిళా రైతు బానోత్ లక్ష్మీ ( లక్ష్మణ్ నాయక్) కి ఘన సన్మానం




హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ మహిళా రైతు నాయకత్వ పురస్కారం బానోతు లక్ష్మి ప్రదానం చేశారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన మహిళా రైతు బానోతు లక్ష్మి (భర్త: లక్ష్మణ్ నాయక్) కి ఉత్తమ మహిళా రైతు నాయకత్వ పురస్కారం ప్రదానం చేశారు. బానోతు లక్ష్మి, ఉద్యాన పంట అయిన మామిడి సాగులో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ ఉత్తమ ఫలితాలను సాధించడంతో పాటు ఇతర రైతులకు కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నారు. ఆమె వ్యవసాయ రంగంలో చూపుతున్న కృషి, నాయకత్వ లక్షణాలను గుర్తిస్తూ హైబిజ్ టి.వి. వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నోవాటేల్ హోటల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి చేతుల మీదుగా మహిళా రైతుల అభివృద్ధికి, ఉద్యాన రంగంలో నాయకత్వ లక్షణాలను ప్రదర్శించినందుకు గాను బానోతు లక్ష్మి కి ఈ అవార్డు ప్రదానం చేశారు . వీరు ఖమ్మం పట్టణం నందు 2013 నుండి కార్బిడ్ రహిత మామిడి పండ్ల మేళా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి ఎం వి మధుసూదన్ ఖమ్మం, బానోతు లక్ష్మి ని అభినందిస్తూ, ఆమె సాధించిన ఈ విజయం ఇతర మహిళా రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రైతులు ఆధునిక సాగు విధానాలను అనుసరించి ఉద్యాన పంటల ద్వారా అధిక దిగుబడి సాధించి మంచి ఆదాయం పొందాలని సూచించారు.

## రేవంత్ రెడ్డి సలహాదారు వెంనారేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక కావడంతో అభినందించిన: టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి.



రాజేంద్రనగర్, మార్చి07 (నేటి శుభోదయ):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సలహాదారు వెంనారేందర్ రెడ్డిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ వారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ మాజీ కార్పొరేటర్ మామిడి నర్సింగ్ రావ్,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిడి ఓం ప్రకాష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైకేల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## మహేశ్వరం నూతన సీఐఎస్ రాఘవేందర్ రెడ్డి కి ఎమ్మార్పీఎస్ నాయకుల ఘన సన్మానం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వరం సిఐ రాఘవేందర్ రెడ్డి కి ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కృష్ణ మాదిగ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ మాట్లాడుతూ... గ్రామాలలో జరుగుతున్న బెల్టు షాప్ లలో మద్యం ఎక్కువ అమ్మడం వలన మద్యానికి బానిసలు అవుతున్నారని తెలియజేశారు. అలాగే గంజాయి డ్రగ్స్ లాంటివి మహేశ్వరం మండలంలో పలు గ్రామాలలో విచ్చలవిడిగా డ్రగ్స్ గంజాయి విక్రయిస్తున్నట్టు తెలియజేశారు ఇలాంటి విషయాలపై తగిన చర్యలు తీసుకోవాలని మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి కి విజ్ఞప్తి చేయడం జరిగింది

## - ఆరుతడి పంటలపై హైదరాబాద్ లో శిక్షణ కార్యక్రమం



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: అఖిల భారత సమగ్ర వ్యవసాయ పరిశోధన విభాగం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో పంటల వైవిధ్యీకరణ కార్యక్రమంలో భాగంగా వరి పంటకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సుచరిత దేవి పంటల వైవిధ్యీకరణ యొక్క అవసరం, రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.డి. లతీఫ్ మెట్ట ప్రాంతాలలో అనుసరించవలసిన సమగ్ర వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ పరిశోధన స్థానం మధిరకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ రుక్మిణి దేవి పప్పు దినుసుల పంటల సాగులో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. శాస్త్రవేత్త శ్రీధర్ మాట్లాడుతూ యాసంగి కాలంలో వరికి ప్రత్యామ్నాయంగా సాగు చేయదగిన పంటలపై రైతులకు సూచనలు అందించారు. అదేవిధంగా శాస్త్రవేత్తలు నాగస్వాతి, పావని, చైతన్య, ఫణిశ్రీలు వరికి ప్రత్యామ్నాయంగా సాగు చేయదగిన ఉద్యాన పంటల సాగు విధానాలు, వాటి ప్రయోజనాల గురించి వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొని పంటల వైవిధ్యీకరణపై సమగ్ర అవగాహన పొందారు.

## మేడ్చల్ జిల్లాలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోటీలు



నేరేడ్ మెట్ , మార్చి 7: 'వికసిత్ భారత్ ఏ 2047' లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్2026 జిల్లా స్థాయి పోటీలు శనివారం మేడ్చల్మల్కాజిగిరి జిల్లాలో నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరి ఆధ్వర్యంలో భవన్స్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ పోటీలు జరిగాయి.కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ప్రిన్సిపాల్ డా. బండి రాజు అధ్యక్షత వహించారు. యువత రాజకీయాలంటే విముఖత చూపకుండా దేశసేవగా భావించి ముందుకు రావాలని ఆయన సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా "1975 ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు: అత్యవసర పరిస్థితి నుంచి భారత ప్రజాస్వామ్యం నేర్చుకున్న పాఠాలు" అనే అంశంపై పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పోటీలలో భవన్స్ కళాశాలకు చెందిన దివ్యా కుమారి, శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన రిత్విక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరికి చెందిన ముక్తి ప్రసాద్, లయోలా కళాశాలకు చెందిన సయ్యద్ అజ్మత్, ప్రసాద్ విలాస్ రాష్ట్ర స్థాయి యువ పార్లమెంట్ పోటీలకు ఎంపికయ్యారు.జ్యూరీ సభ్యులుగా మాజీ ఆర్టీఐ కమిషనర్ దిలీప్ రెడ్డి, సిటీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ కె. భాస్కర్, నల్గొండ ఎన్జీ కళాశాల డా. ఎ. మల్లేశం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ప్రొఫెసర్ తుడి వెంకటరెడ్డి, డా. ఎస్. యాదగిరి వ్యవహరించారు. కార్యక్రమానికి నిర్వాహకుడిగా డా. జి.ఎన్. జగన్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి నిలయం మేనేజర్ రజనీ ప్రియా, భవన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.ఎస్.వి.ఆర్.కె. చౌదరి, 'మేరా యువ భారత్' అకౌంట్స్ ఆఫీసర్ ఎం. రామచంద్రరావు, రెండు రాష్ట్రాల ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సైదా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డా. హరిత, డా. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జన ఔషధి పథకం ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన మందులు: ఈటల



నేరేడ్మెట్, మార్చి 7:నేరేడ్మెట్ డివిజన్ ఆర్కేపురం ఆఫీసర్స్ కాలనీలోని గీతా జ్ఞాన్ భవన్‌లో గోపు రమణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పథకం వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలు చేస్తున్న భారతీయ జన ఔషధి పథకం ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన మందులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సాధారణ ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు, వృద్ధులు, పేదలకు వైద్య ఖర్చులను తగ్గించడంలో ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు.



దేశవ్యాప్తంగా వేలాది జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జన ఔషధి కేంద్రాల ద్వారా మందులు కొనుగోలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.కార్యక్రమంలో నేరేడ్మెట్ మాజీ కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, శ్రవణ్, సీనియర్ నాయకుడు కొతపల్లి ఉపేందర్ రెడ్డి, సత్యనారాయణ, సుధాకర్, శ్యామ్, సాయి, ఆకారం సాయి, మహాపాత్ర, సుదర్శని, ప్రసన్న తదితర కాలనీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## - స్త్రీ గౌరవం సమాజ అభివృద్ధికి పునాది



ఖమ్మం, నేటి శుభోదయ ::: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని ఉమెన్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదు, స్త్రీ లేనిదే గమనం లేదు. ఒక చిన్నారిగా, సోదరిగా, భార్యగా, తల్లిగా, శక్తి స్వరూపిణిగా ఇలా స్త్రీ జీవితంలో ఎన్నో పాత్రలు పోషిస్తూ, కుటుంబ బాధ్యతలను తన భుజాలపై మోస్తుంది అని, మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని,మహిళలకు విద్య, ఆత్మవిశ్వాసం, అవకాశాలు కల్పిస్తే వారు సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ నేటి మహిళలు విద్య, సాంకేతికత, వ్యాపారం వంటి అనేక రంగాల్లో విశేష విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఈ రోజు కేవలం శుభాకాంక్షలు చెప్పుకునే రోజు కాకుండా,



మహిళల హక్కులతో పాటు, సమాజంలో వారికి ఉండాల్సిన గౌరవాన్ని గుర్తుచేసుకునే రోజు అని పూర్వం నుండి ఇప్పటి వరకు, ఎందరో మహిళలు ఎన్నో అడ్డంకులను ఎదిరించి, ఆత్మగౌరవంతో నిలబడి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించుకుంటూ. శాస్త్ర సాంకేతిక రంగం నుండి అంతరిక్షం వరకు, క్రీడల నుండి రాజకీయాల వరకు,స్త్రీలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు అని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజం, దేశ నిర్మాణంలో కీలక స్థానాన్ని కలిగి ఉన్నారని, విద్యార్థినులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది, విద్యార్థినులను సన్మానించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి,పద్మజ,డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, , ఎలక్ట్రికల్ విభాగం అధిపతి కృష్ణ ప్రసాద్, డాక్టర్ చార్యులు, సురేష్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి అధికారులకు వినతి పత్రం

**అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న తుమ్మల పృథ్వీరాజ్ పై చర్యలు తీసుకోండి శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ కి మరియు జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ సర్కిల్ 17 కి బాధితుల ఫిర్యాదు**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 07:) మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి డివిజన్ 65 జిహెచ్ఎంసి పరిధిలో 64 65 66 సర్వే నెంబర్లలో ఎలాంటి పర్మిషన్స్ అనుమతులు లేకుండా ప్రహరీ గోడలు నిర్మాణం టీ స్టాల్ పాన్ షాప్ రెడీమేడ్ డబలు షెడ్డు నిర్మాణాలు ఇలాంటి పర్మిషన్స్ లేకుండా ఇటిక బట్టీలు నిర్మాణాలు జరుగుతున్నావని ఆయా సర్వే నెంబర్లలో కొనుగోలు చేసిన ప్లాట్లు సర్వేనెంబర్ 64 65 66 మొత్తం విస్తీర్ణం 11 ఎకరాల ఒక గుంట భూమి యందు 1986 సంవత్సరంలో జిపి లేఅవుట్ లో ప్లాట్ కొనుగోలు చేసినాము మేము అనగా వీరేశం మరియు సుధారాణి ప్లాట్ నెంబర్ 125 126 126/ఏ 600 చ "గజాలు డాక్యుమెంట్ నెంబర్ 39 72/2004 మరియు 104 105 106( 600 చదరపు గజాలు డాక్యుమెంట్ నెంబర్ 3973/2004 సంవత్సరంలో రిజిస్టర్ అయినాయి అక్రమంగా చొరబడి తుమ్మల పృథ్వీరాజు తన అనుచరులు అక్కడ నిర్మాణాలు చేపడుతున్నారు అని వేరువేరుగా కమిషనర్లకు ఫిర్యాదుదారులు అదేవిధంగా దుర్గాబాయి ప్లాట్ నెంబర్ 41 42 మరియు శాంత 207 ఫ్లాట్ నెంబర్ వీరేందర్ సింగ్ ప్లాట్ నెంబర్ 185 ప్లాట్లు కొనుగోలు చేసినారు అని తెలియజేశారు అట్టి సర్వే నెంబర్లలో నిర్మాణమవుతున్న వాటిని తొలగించగలరని ఫిర్యాదుదారులు అధికారులకు విజ్ఞప్తి చేశారు ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని వాటిని తొలగిస్తామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు

## మల్కాజిగిరిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మల్కాజిగిరి, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక రోజు ముందుగా శనివారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మరియు మౌలాలి సర్కిళ్లకు చెందిన మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మల్కాజిగిరి సర్కిల్ కమిషనర్ శ్రీమతి జాకియా సుల్తానా, మౌలాలి కమిషనర్ గోపాల్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా కెనరా బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ గౌడ్, టీఎస్‌సీఏబీ బ్యాంక్ మేనేజర్ శ్రావంతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మహిళా సంఘాలకు అందుబాటులో ఉన్న వివిధ ఆర్థిక పథకాలు, రుణ సదుపాయాల గురించి వివరించారు. మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అవసరమైన రుణాలు అందించడంలో బ్యాంకులు సహకరిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అతిథులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి, మౌలాలి ప్రాంతాలకు చెందిన మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చింతకుంటపల్లిలో ప్రజా పాలనప్రగతి ప్రణాళికకు శ్రీకారం



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల ఆవరణలో పరిసరాలను శుభ్రం చేస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్, ఎంపిడిఓ రవిచంద్రకుమార్, ఎంపిఓ కిష్టయ్య, ఉపసర్పంచ్ సంధ్య, వార్డు సభ్యులు బైకని మల్లేష్ యాదవ్, పల్లెమోని కళమ్మ, గుండెల్ల జంగయ్య, వట్టెల మనీష, సల్మా బేగం, అనేమోని శివశంకర్, డోలా శంకర్, గ్రామ సెక్రటరీ మురళి పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రారంభమైన సీనియర్ నేషనల్ పారా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్



హైదరాబాద్, మార్చి 7:దేశవ్యాప్తంగా ఉన్న పారా క్రీడాకారుల ప్రతిభను ప్రతిబింబించే 7వ సీనియర్ నేషనల్ పారా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ శనివారం ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ (కాన్హా శాంతి వనం) వేదికగా నేటినుంచి 10 తేదీ వరకు ఈ జాతీయ స్థాయి పోటీలు జరుగుతున్నాయి.ఈ చాంపియన్‌షిప్‌లో దేశం నలుమూలల నుంచి దాదాపు 700 మంది పారా బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. వీరిలో సుమారు 200 మంది వీల్‌చైర్ క్రీడాకారులు కూడా ఉండటం విశేషం. జాతీయ చాంపియన్లు, పారాలింపిక్ పతక విజేతలు సహా ప్రముఖ క్రీడాకారులు పాల్గొనడంతో పోటీలు ఉత్కంఠభరితంగా సాగనున్నాయి.వివిధ విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ పోటీ పడుతున్నారు. అర్హత రౌండ్లు మరియు ప్రధాన మ్యాచ్‌లు మార్చి 9 వరకు కొనసాగగా, మార్చి 10న ఫైనల్ పోటీలు నిర్వహించనున్నారు. దేశంలో పారా క్రీడలకు ప్రోత్సాహం కల్పించడంతో పాటు క్రీడాకారులకు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను నిరూపించుకునే వేదికగా ఈ చాంపియన్‌షిప్ నిలుస్తోంది.ప్రారంభ కార్యక్రమానికి భారత బ్యాడ్మింటన్ సంఘం గౌరవ ప్రధాన కార్యదర్శి మరియు పారా బ్యాడ్మింటన్ చైర్మన్ సంజయ్ మిశ్రా, పారా బ్యాడ్మింటన్ వైస్ చైర్మన్ ప్రభాకర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సంజయ్ మిశ్రా మాట్లాడుతూ, హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రపంచ స్థాయి సౌకర్యాలతో పారా క్రీడాకారులకు అనుకూలంగా ఉండే అరుదైన వేదిక అని అన్నారు. దేశవ్యాప్తంగా పారా బ్యాడ్మింటన్‌కు పెరుగుతున్న ఆదరణను ఈ పోటీలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.భారత బ్యాడ్మింటన్ జాతీయ ప్రధాన కోచ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, పారాలింపిక్ మరియు ప్రపంచ చాంపియన్‌షిప్ పతక విజేతలు ఈ పోటీల్లో పాల్గొనడం సంతోషకరమని అన్నారు. యువ క్రీడాకారులకు ఇది ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ దాజీ (శ్రీ కమలేష్ డి. పటేల్) మాట్లాడుతూ, ఈ క్రీడాకారుల ధైర్యం, పట్టుదల అందరికీ స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ఉత్కంఠభరితమైన పోటీలు జరగనున్నాయి. దేశంలోని అగ్రశ్రేణి పారా క్రీడాకారులు పాల్గొంటుండటంతో ఈ చాంపియన్‌షిప్‌పై క్రీడాభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

## నీతి నిజాయితీకి, అభివృద్ధికి మారుపేరు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**– జిల్లా కాంగ్రెస్ కమిటీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నీతి, నిజాయితీకి, అభివృద్ధి కి నికార్సైన నిలువెత్తు మనిషిగా నాలుగు దశాబ్దాలుగా అభివృద్ధి అంటే తుమ్మల అనే మార్క్ ను ప్రదర్శిస్తూ నేటికీ అదే ఆదర్శ భావాలతో రాజకీయాలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పేర్కొన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అవాకులు చెవాకులు మానుకోవాలని హితవు పలికారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పువ్వాడ అజయ్ కుమార్ భూదాన్ పేదలను కల్లబొల్లి కబుర్లతో మభ్యపెడుతున్నారని ఈ భూములపై గత ప్రభుత్వ హయాంలో కోర్ట్ లో వేశారని అట్టి తీర్పు ఈనాటికి వెలువడిందని, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పది సంవత్సరాలు కళ్ళు మూసుకొన్నావా, భూదాన్ పేదల దగ్గర గద్దలు లాగా మారి వారిని మభ్యపెట్టి వారి దగ్గర డబ్బులు పోగుచేసుకొన్నారని,ఇకనైనా అనవసర ఆరోపణలు మాని అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగు దశాబ్దాల చరిత్ర గల నీతి నిజాయితీకి జిల్లా అభివృద్ధికి ఏ విధంగా పాటుపడ్డారో జిల్లా ప్రజలందరికీ తెలుసునని తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజక వర్గంలో గెలిచినప్పటి నుండి నియోజకవర్గం దినదినాభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు.అటువంటి వారిపై నిందలు వేయటం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉంటుందని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల గోపాల్, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యే- ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్

**కలిసికట్టుగా పని చేద్దాం.. ఖేడ్ ఆదర్శ మున్సిపాలిగా తీర్చిదిద్దాం ఎంపీ, ఎమ్మెల్యే**



నారాయణఖేడ్ మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలొ భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలొ పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ పాల్గొన్నారు.ముందుగా మహిళమానుకందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఏమ్మెల్యే తెలిపారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలొ భాగంగ ప్రజలకు మరింత చేరువయ్యే పారదర్శక ప్రజా పాలన, పట్టణంలోని మౌలిక వసతుల అభివృద్ధి, ప్రతి కుటుంబం వరకు ప్రభుత్వ పథకాలను చేర్చే దిశగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను ఈ సందర్భంగా నాయకులు వివరించారు. స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి సంబంధించిన ఆదేశాలు అధికారులకు జారీ చేశారు. డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు, విద్యుత్, శానిటేషన్‌తో పాటు విద్య, ఆరోగ్య రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి వార్డు సమస్యలను వార్డులవారీగా గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర నిధులను సక్రమంగా వినియోగించి నారాయణఖేడ్ పట్టణాన్ని అభివృద్ధి పట్టణంగా మలచడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. పట్టణంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, మంజూరు కావాల్సిన నిధుల విషయంలో పార్లమెంట్ స్థాయిలో నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తానని భరోసా ఇచ్చారు.అనంతరం మున్సిపల్ శానిటేషన్ వర్కర్లకు సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాగ్జీవన్,ఖేడ్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ దారం శంకర్, కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ఇంటిగ్రేటెడ్ ఫార్మర్ క్లస్టర్ ఆధ్వర్యంలో

# సమగ్ర వనసాయ పద్ధతులపై శిక్షణ



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండలంలోని వేములనర్వ, ఎక్లాసఖాన్‌పేట, సంగెం గ్రామాల్లో ఇంటిగ్రేటెడ్ ఫార్మర్ క్లస్టర్ ఆధ్వర్యంలో సమగ్ర, సమృద్ధి వనసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మార్చి 5 నుండి 7 వరకు ఎస్ఇఆర్పీ మరియు డబ్ల్యూఎస్ఎఎన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పిఆర్ఎ, ఇపిఆర్ఎ పద్ధతుల ద్వారా గ్రామస్తులు, రైతులు, మహిళా రైతుల పాల్గొనికతో ఈ కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా డబ్ల్యూఎస్ఎఎన్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. అంతర పంటలు సాగు చేయడం, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల రైతుల ఆదాయం పెరగడంతో పాటు ప్రజల ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని తెలిపారు.అలాగే పశు పోషణలో భాగంగా పశువుల ఆరోగ్య సంరక్షణ, రోగ నివారణ చర్యలు, కాటిల్ షెడ్ నిర్మాణం, నెట్ షెడ్ వినియోగం, పశువులకు త్రాగునీటి తొట్టెల ఏర్పాటు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కలుపు మందుల వాడకాన్ని తగ్గించి చిన్న వ్యవసాయ పనిముట్ల వినియోగం, బయో-చార్ వంటి సేంద్రియ పద్ధతులను ఉపయోగించడం ద్వారా భూమి సారాన్ని పెంచుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ,డిపిఎం నర్సిములు, డబ్ల్యూఎస్ఎఎన్ టీమ్ సభ్యులు అంజిలయ్య, నాపాత్ర, వాస్య, కేశంపేట ఎఫ్‌పిసి ప్రతినిధులు నేటుర్, లక్ష్మణ్, విజయ్, సీసీ సభ్యులు యాదమ్మ, పులిమేయి, విడిఎ మంజుల, బిత్త, బాగ, మల్లేష్, జంగలరు, గ్రామ సంఘ సభ్యులు సుగుణమ్మ, లలిత, యాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**-పేదల సొంతింటి కలను సాకారం చేయడమే**

**ఇందిరమ్మ ఇళ్ల చేపట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం**





నారాయణఖేడ్ మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి :నారాయణఖేడ్ మండలం పరిధిలోని ర్యాకల్ గ్రామానికి చెందిన విద్యావతి భర్త గోపాల్ గారికి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ మహోత్సవంలో ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథక లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల గౌరవం కోసం, భద్రత కోసం గృహనిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు ర్యాకల్ గ్రామంలోని అర్హులైన గృహ లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు విద్యావతి కుటుంబానికి నూతన గృహంలో సుఖసంతోషాలు, సంపద చేకూరాలని ఆశీర్వదించిన ఎమ్మెల్యే, కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్థులు, మహిళా సంఘాలు, స్థానిక నాయకులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామగుండంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

**రామగుండం లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి, మార్చి- 07 నేటి శుభోదయ : రామగుండం నగరంలో చేపట్టిన కాల్వ పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండంలో విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖని పట్టణం లోని 49 డివిజన్ మార్కండేయ కాలనీ లో జరుగుతున్న కాల్వ పూడికతీత పనులు, ఎన్టిపిసి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల, రామగుండం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల, రామగుండం లోని లింగాపూర్ సమీపంలోని రోడ్డు విస్తరణ పనులు, పైప్ లైన్ పనులు, రామగుండం లోని మండల పశు వైద్యశాల, రామగుండం లోని సబ్ రిజిస్టర్ కార్యాలయం, అంతర్గాం మండలంలోని కుందనపల్లి కేజీబీవీ లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ..... గోదావరిఖని పట్టణంలోని కాలువ పూడిక తీత పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండం లోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు గదులు, కాంపౌండ్ వాల్, భోజనశాల ,పనులను వచ్చే మే మాసం నాటికి పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అన్నారు.కేజీబీవీ కుందనపల్లిలో డార్క్ ఏరియా లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, కోతులు సమస్యలు తలెత్తకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, గ్రౌండ్ లెవెలింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మస్జిద్ చౌరస్తా నుండి లింగాపూర్ వరకు చేపట్టిన 4 లైన్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ఆటంకంగా ఉన్న పైప్ లైన్ తరలింపు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పశు వైద్యశాలలో సిబ్బంది విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వేసవి దృష్ట్యా త్రాగునీరు అందుబాటులో పెట్టాలని, స్లాట్ ప్రకారం రిజిస్ట్రేషన్ సకాలంలో అయ్యేలా చూడాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ శాఖ డీఈ అప్పల్ నాయుడు, ఏఈ రాజ్ కుమార్, రోడ్లు భవనాలు శాఖ ఏఈ జావిద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## - మహిళా కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ మహిళా కళాశాల, ఖమ్మం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ బానోతు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర పురుష సిబ్బంది కేక్ కట్ చేసి కళాశాల మహిళా సిబ్బందిని శాలువాల తో సత్కరించారు. తదుపరి మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిలను ఉద్దేశించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కళాశాల పూర్వ విద్యార్థినులు డాక్టర్ దర్షన్ రిటైర్డ్ ఆర్ జె డి, డాక్టర్ జి.పద్మావతి రిటైర్డ్ ప్రిన్సిపాల్ మాట్లాడారు. డాక్టర్ దర్షన్ మాట్లాడుతూ స్త్రీలను గౌరవించిన చోట దేవతలు నివసిస్తారని ప్రతి ఒక్క స్త్రీ తనని తాను రక్షించుకునేలా తయారవ్వాలని అన్నారు. డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థినిలు అంతర్జాల నేరాల పట్ల జాగరూకతతో ఉండాలి అన్నారు. మరొక ముఖ్యఅతిథి సిఐ అంజలి మాట్లాడుతూ విద్యార్థిని లు మంచి నైతిక విలువలను పెంపొందించుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమమునకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని శక్తివంతంగా తయారవ్వాలన్నారు . మహిళా సాధికారత విభాగ కన్వీనర్ సావిత్రి ఈ కార్యక్రమానికి విచ్చేసిన, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏజే రామారావు, సీనియర్ అధ్యాపకులు డా. సిహెచ్ రమేష్, డా. వెంకటేశ్వర్లు, రమాదేవి, డాక్టర్ బొండ్యాలు, డా. రవి శంకర్, రామకుమార్ స్వామి, శ్రీనివాసరావు రామారావు, జానకి రామ ప్రసాద్, శోభారాణి విజయ,నాగమణి,డా. కవిత,డా. వెంకన్న, డా.గాయత్రి, డా. చరిత్ర, సింధు, శైలజ,సాగరిక, దీప్తి,కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**



మంథని/పెద్దపల్లి, మార్చి -07 నేటి శుభోదయ: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా 2026, మార్చి 06 నుండి ఆరోగ్య శాఖ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు రోజు ఒక ఆరోగ్య కేంద్రములో నిర్వహించు చున్నాము అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ తెలిపారు. ఇందులో గైనకాలజీ, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్, ఆప్తల్మోలజి, జనరల్ మెడిసిన్ మరియు డెంటల్ స్పెషలిస్ట్ సేవలు అందించడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లోని స్పెషలిస్ట్ సేవలను సమీప ఆరోగ్య కేంద్రం లో నిర్వహించినపుడు ప్రజలు సద్వినియోగం చేసు కావాలని కోరారు. స్పెషలిస్ట్ ఆరోగ్య శిబిరాల షెడ్యూల్ ఈ విదంగా ఉన్నాయి. మార్చ్ 6న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాఘవాపూర్, 7న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓదల మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడ్డగుంటపల్లి, 9న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అల్లురు, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్నూర్, 10న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జనగాం మరియు పట్టాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 5- ఇన్ఇంక్లిన్, 11న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు , పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్ష్మీపూర్, 12న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దపల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం , 13న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరాంపూర్, 14న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంతర్గం, 16న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాసంతానగర్,17న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బేగంపేట్, 18న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎలిగేడు, 20న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గద్దలపల్లి, 23న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి, 24న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూలపల్లి, 25న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కామన్పూర్, 26న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొలనూర్, 28న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూనారం, 30న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడారం, 31న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముత్తారం.

## అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-- సంక్షేమ పథకాలను సద్వినియోపరుచుకోవాలి మంత్రి కొండా సురేఖ**

**--కాశీబుగ్గలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ**



వరంగల్ ప్రతినిధి :మార్చి 07,నేటి శుభోదయ.:అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు శనివారం వరంగల్ కాశిబుగ్గ 20వ డివిజన్ లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి కొండా సురేఖ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాశిబుగ్గ 20వ డివిజన్ కు చెందిన క్యాతం రవీందర్ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.తొలుత కాశిబుగ్గ జంక్షన్ నుండి తిలక్ రోడ్డు కెవిఎస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ క్యాతం రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం కేవీఎస్ ఫంక్షన్ హాల్ లో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరికల సంబంధించిన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖ్యాతం రవీందర్ కు పార్టీ కండువా కప్పి మంత్రి కొండా పార్టీలోకి ఆహ్వానించారు వారితో పాటు వందలాదిమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోపరుచుకున్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయన్నారు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకురావన్నారు పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి రవీందర్ కాంగ్రెస్ పార్టీలో చేయడం అభినందనీయమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామి కాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్,కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్,చీతాకుల సునీల్ కమాన్, కావటి కవిత, సురేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు దాసరి రాజేష్ కుసుమ సతీష్ నమిండ్ల లావణ్య రాజమణి సంతోష్ మాజీ కార్పొరేటర్లు, వివిధ డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## - మహిళా కళాశాల లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం





ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఉన్నత విద్యా శాఖ ఆదేశాల మేరకు కళాశాల బలోపేతం కొరకు తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంధాలయం, క్యాంపస్ మొదలైనవి శుభ్రం చేశారు. ప్రిన్సిపాల్ బాణోతు రెడ్డి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి, పరిశుభ్రత, విద్యార్థినిలకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించి కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యం ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎ జె రామారావు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకుమారస్వామి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సంగారెడ్డినియోజకవర్గం లో రూ. 4311కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనుల

**ప్రతిపాదనలను జిల్లా ఇంఛార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి కి అందించిన**

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**వివిధ దశల్లో ఉన్న పనుల అనుమతుల ప్రక్రియ,**

**నిధుల మంజూరును వేగవంతం చేయాలని వినతి**



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అందించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తక్షణమే నిధుల మంజూరు ప్రక్రియ ను వేగవంతం చేయాలని సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య ను ఆదేశించిన ఇంచార్జి మంత్రి వివేక్ సంగారెడ్డి మార్చ్ 7 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి నియోజవర్గం లో చేపట్టబోయే అభివృద్ధి కోసం మంత్రి కి అందించిన పనుల ప్రతిపాదన వివరాలు 1) మహబూబ్ సాగర్ సుందరీకరణ - రూ. 500 కోట్లు 2) సంగారెడ్డి మున్సిపాలిటీ లో వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులు - రూ.300 కోట్లు 3) సంగారెడ్డి పట్టణం లో మంచి నీటి సరఫరా అభివృద్ధి - 170 కోట్లు 4) సదాశివపేట పట్టణం లో మంచి నీటి సరఫరా అభివృద్ధి - 135 కోట్లు 5) కొండాపూర్ మండలం తొగర్ పల్లి, ఆలియాబాధ్ లలో 125 గజాల చొప్పున 93 మంది లబ్ధిదారులకు పంపిణీ 6) సంగారెడ్డి బైపాస్ రోడ్ లో టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు 7) సంగారెడ్డి పట్టణం లో ని రాజీవ్ గృహకల్ప ఇళ్ల సముదాయం లో మౌలిక వసతుల కల్పన కోసం - 45 కోట్లు 8) సంగారెడ్డి పట్టణం లోని ఇల్లు లేని 5000 నిరుపేదల కు ఇంటి స్థలాల కోసం 200 ఎకరాల స్థలం 9) సదాశివపేట పట్టణం లోని ఇంటి స్థలం లేని 5000 మంది నిరుపేదల కోసం 200 ఎకరాల స్థలం 10) సంగారెడ్డి నియోజకవర్గం లో వివిధ గ్రామాల్లో మంచి నీటి సరఫరా కోసం - 15 కోట్లు11) సంగారెడ్డి పట్టణం లో వరద నీటి మళ్లింపు కు ప్రత్యేక డ్రైనేజీ నిర్మాణం - రూ.130.75 కోట్లు 12) సంగారెడ్డి మార్కెట్ కమిటీ లో అభివృద్ధి పనుల కోసం- రూ. 6 కోట్లు 13) సంగారెడ్డి నియోజకవర్గం లోని చెరువుల సుందరీకరణ కోసం - రూ.3000 కోట్లు 14) సంగారెడ్డి పట్టణం లోని శిల్పా రామం లో పెండింగ్ పనులు కోసం - రూ. 10 కోట్లు 15) సదాశివపేట పట్టణం లోని సిద్ధాపూర్ లో పట్టాలు కలిగి ఉన్న 2100 మంది లబ్ధిదారులకు పొజిషన్ ఇవ్వడం 16) సదాశివపేట మున్సిపాలిటి లోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనుల కోసం వార్డుకు రూ.8 కోట్ల చొప్పున 26 వార్డులకు రూ. 208 కోట్లు నిధులు

## యడారం లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం.... వజ్రేష్ యాదవ్



శామీర్ పేట , మార్చి 7: అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని యాదారం గ్రామంలో అంకం లక్ష్మిభిక్షపతి దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుక శనివారం ఘనంగా జరిగింది. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేశ్, వైస్ చైర్మన్ కన్రెడ్డి మాలతి, మాజీ సర్పంచ్ యాంజాల్ సుజాత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో అతిథులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. లబ్ధిదారురాలు అంకం లక్ష్మి మాట్లాడుతూ రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో సొంతింటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గురకాల దీపికా సాయికృష్ణ, సరసం వనజా అశోక్ రెడ్డి, సామల జశ్వంత్ రెడ్డి, ముద్దం సుధాకర్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి, మాజీ ప్రజాప్రతినిధులు మందా జగన్నాథం, ముద్దం రాఘవ రెడ్డి, కొమ్ము వినోద్, చిటుకుల రాజశేఖర్ రెడ్డి, మనిగొండ నవీన్, నర్సింగ్ రావు, పాండు, సతీష్, కోడూరి దినేష్, తలారి బాబు, కుడుముల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు పాఠశాలకు దీటుగా సిరిగిరిపురం ప్రభుత్వ పాఠశాల సర్పంచ్ కృష్ణవేణి శ్రీను



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను మాట్లాడుతూ... ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్టు తెలియజేశారు పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మండల స్థాయి నుంచి వచ్చే అధికారులకు గ్రామం ఆదర్శంగా ఉండే విధంగా పాఠశాలలో టాయిలెట్స్ మరియు డిజిటల్ క్లాసులు ఉపాధ్యాయులు సమయానికి వస్తున్నారా లేదా అన్న విషయంపై తెలుసుకోవడం లాంటి అదేవిధంగా వచ్చే సంవత్సరంలో ప్రైవేటు చేరకుండా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలను మండల స్థాయి మరియు జిల్లా స్థాయిలోనే ఆదర్శ పాఠశాలగా చేయడమే లక్ష్యంగా.. విద్యార్థినీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఏ విధమైన సౌకర్యాలు ఉంటాయో అదేవిధంగా సౌకర్యాలు గ్రామ స్కూల్లో ఉంటాయని సర్పంచ్ కృష్ణవేణి శ్రీను తెలియజేశారు గ్రామ ప్రజానీకం ప్రతి ఒక్కరూ ప్రైవేటు పాఠశాలల్లో వేయకుండా ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉన్నత విద్య అందించడం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో వేయాలని తల్లిదండ్రులను విజ్ఞప్తి చేయడం జరిగింది

## - సింగరేణి సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సిసిఎల్ ) సీఎండీ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, పరస్పర సహకారంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ కూడా పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీలో చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ అధ్యక్షతన సాధారణ సమావేశం

సంగారెడ్డి మార్చ్ 7 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి మున్సిపాలిటీలో సాధారణ సమావేశంలో కొన్ని అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.గంజి మైదాన్ లో గల 67 షాపు లకు నెలసరి అద్దె 2000 రూపాయలు నిర్ధారించారు 38 వార్డ్ ల లో వేసవి కాలం దృశ్య నూతన బోర్ ల కోసం 45 లక్షలు రూపాయలు కేటాయించారు 38 వార్డ్ ల లో స్ట్రీట్ లైట్స్ కోసం 30 లక్షలు రూపాయలు కేటాయించారు కొన్ని వార్డులు లలో అత్యవసరంగా ఉన్న రోడ్స్, యు జి డి కోసం ప్రతిపాదనాలు చేశారు .పట్టణం లో పైప్ లైన్ ల లీకేజీ ల కోసం 30లక్షలు కేటాయించుకోవడం జరిగింది.. ప్రత్యేక శానిటేషన్ నిర్వహణ కోసం 20లక్షలు కేటాయించారు తదుపరి సభ్యులు చేసిన సూచనలు సిబ్బంది నోట్ చేసుకొని పరిష్కరాలు చేయాలనీ చైర్మన్ సూచించారు మార్చ్ 8 పురస్కరించుకొని మహిళా దినోత్సవ వేడుకలు మహిళా సిబ్బంది, మహిళా కౌన్సిలర్ ల సమక్షం లో చైర్మన్ చేతుల మీదుగా జరుపుకొన్నారు ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ వైస్ చైర్మన్ షేక్ షఫీ అహ్మద్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి , సభ్యులు, మున్సిపల్ సిబ్బంది ఫాల్గొన్నారు

## అగ్నికి ఆహుతైన పామాయిల్ జామ, నిమ్మ కొబ్బరి తోట



ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన పోతురాజు లావణ్య అనే రైతు పొలంలో గత మూడు సంవత్సరాల క్రితం పామ్ ఆయిల్ తోట మూడు ఎకరాల ఆరు కుంటల భూమిలో వేశారు . అందులో అంతర పంటగా నిమ్మ, జామ, కొబ్బరి మొక్కలు వేసి ఎంతో జాగ్రత్తగా చూసుకుంటూ ఉన్న సందర్భంలో పామాయిల్ తోట క్రాపు కొచ్చే దిశ కు వచ్చినాక మూడున గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు వేయడంతో పామాయిల్ తోట సుమారు మూడు ఎకరాల ఆరుకుంటలలో ఎకరం నర పొలం దాకా నిమ్మ, జామ, పామాయిల్, కొబ్బరి మొక్కలు పూర్తిగా ఖాళీ బూడిదై నాయి. ఈ విషయం పొలం రైతు అయిన లావణ్యకు తెలిసి చేను వద్దకు పోయి చూసుకొని లబోదిబో అని ఏడుస్తున్న పరిస్థితులు అక్కడ దగ్గరనే గేదలు కాసుకుంటున్న ఒక వ్యక్తి మీద అనుమానం రావడంతో అతనిని మందలించి అడగగా అతను నిర్లక్ష్య సమాధానం చెప్పటంతో స్థానిక బోనకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనైనది వెంటనే ఏ ఈ ఓ పంట పొలం దగ్గరకు వచ్చి పరిశీలించడం జరిగింది. ఉద్యాన శాఖ వారు తక్షణం పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి రైతును ఆదుకోవాలని కోరుతున్నారు.



# చిన్నదగడ గ్రామ రైతు వేదిక లో వార్డు మెంబర్ల ట్రైనింగ్ కార్యక్రమం పూర్తి

**మండల ఎంపీడీవో సువర్ణ ఆదర్శ్ గౌడ్ మండల ఎంపీవో రామస్వామి**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ :చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నూతనంగా గెలుపొందిన వార్డు మెంబర్లకు ప్రభుత్వ ఆదేశానుసారం ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, మండల పంచాయతీ అధికారి రామస్వామి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండలంలోని కొన్ని గ్రామాలను మొదటి విడత, కొన్ని గ్రామాలను రెండో విడతగా, ఎంపిక చేయడం జరిగింది. మొదటి విడత 8 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 78 మంది వార్డు సభ్యులకు చిన్నదగడ గ్రామ రైతు వేదిక లో వార్డు మెంబర్లకు ఐదు రోజులపాటు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు విజయవంతంగా ముగిసింది. అలాగే



రెండో విడత 9వ తారీకు నుంచి 13వ తారీకు వరకు రెండో విడత 9 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 78 మంది వార్డు మెంబర్లకు పెదమారురు గ్రామ రైతు వేదిక నందు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడును. కావున 9 గ్రామాల వార్డు మెంబర్లు ఇట్టి ట్రైనింగ్ కార్యక్రమం సద్వినియోగం చేసుకొనగలరు అని తెలియజేస్తున్నాము. ఈ గ్రామ పంచాయతీలు లక్ష్మీపల్లి, చిన్నంబావి, పెదమారురు, కొప్పునూరు, చిన్నమారురు, వెల్టూరు, అయ్యవారిపల్లి, కాలూరు, చెల్లెపాడు, ఈ తొమ్మిది గ్రామాల వార్డు మెంబర్లకు సోమవారం నుండి ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడును. అందరు వార్డు సభ్యులు విచ్చేసి ఇట్టి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోగలరని ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, మండల పంచాయతీ అధికారి రామస్వామి కోరడమైనది.

# రైతు ను ప్రభుత్వం ఆదుకోవాలి : దొండపాటి

ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన పోతురాజు లావణ్య అనే రైతు పొలంలో ఇటివల పామాయిల్, నిమ్మ, జామ కొబ్బెర ,మూడు ఎకరాల తోట కు నిప్పు అట్టు కొని బూడిదైపోయిన పంటను పరిశీలించి ప్రభుత్వం రైతును అన్ని విధాలుగా ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు చేతికొచ్చే సమయానికి అగ్గిపాలు కావటం చాలా దురదృష్టకరమైనదని వారు అన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపోయిన రైతు కోలుకోవడానికి కావలసిన ప్రభుత్వ సహాయ సహకారాలు తక్షణమే అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే ఇంటింటా సౌభాగ్యం

**సర్పంచ్ మూడవత్ గబ్రు చౌహన్**

**సిడి తాండలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 07 : షాద్నగర్ న్యూస్ కం పరిధిలోని నందిగామ మండలం చాకలి దాని గుట్ట తండాలో ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటింట సౌభాగ్యాన్ని అందిస్తుందని సర్పంచ్ మూడవత్ గబ్రు చౌహన్ స్పష్టం చేశారు.నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి సర్పంచ్ మూడవత్ గబ్రు చౌహన్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని సర్పంచ్ మూడవత్ గబ్రు చౌహన్ చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయిటీ సెక్యూరిటీ రవీందర్ నాయక్,ఉపసర్పంచ్ రవీందర్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ రూప్సింగ్ నాయక్,నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సేల్ అధ్యక్షుడు,వార్డ్ సభ్యులు శ్రీను నాయక్,బుజ్జి శంకర్ నాయక్,శాంతి శ్రీనివాస్,నాగేష్ నాయక్,పత్తి శ్రీను,వాటర్ మాన్ దీప్లా,గోవింద్ నాయక్,మోహన్ బాబు,రవీందర్,కిషన్ నాయక్,రాము నాయక్,హేమంత్ నాయక్,దశ్రు నాయక్,గోపాల్ నాయక్,కారోబార్ శ్రీను,తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## - క్విజ్ పోటీలు విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందిస్తాయి

**( విజ్ఞాన్ లో ఆసక్తికరంగా క్విజ్ పోటీలు)**

ఖమ్మం , ఇల్లందు , నేటి శుభోదయ ::: పాఠశాలల్లో నిర్వహించే వక్తృత్వ, క్విజ్ పోటీలు విద్యార్థుల ప్రతిభాపాటవాలను వెలికితీస్తాయని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి.సూర్యనారాయణ పేర్కొన్నారు.ఇల్లందులోని విజ్ఞాన్ విద్యా సంస్థలో గురువారం విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభా పాటవాలను పెంపొందించడానికి, బహుముఖ వికాసానికి, పోటీతత్వానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ పోటీలలో బహుమతులు సాధించాలనే ఆసక్తితో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం ప్రశంసనీయమని పేర్కొంటూ ప్రతిరోజు రెగ్యులర్ బోధనకు తోడుగా విద్యార్థులను ఈ పోటీప్రపంచంలో ముందుంచేందుకు తరచుగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇల్లందులో బొగ్గును కనుగొన్నది ఎవరు, సింగరేణి కాలరీస్ రైల్వే స్టేషన్ ను ఏ సంవత్సరంలో స్థాపించారు, సింగరేణి ఆవిర్భావ దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటాము, ఇల్లెందును పూర్వం ఏమని పిలిచేవారు, ఇల్లెందు లో గల ప్రాచీన గ్రంథాలయం పేరేమిటి తదితర అనేక ఆసక్తికరమగు ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు చెప్పారు. విజ్ఞాన్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తూ వారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వరంగల్‌కు భారీ ఊరట:

**అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టుకు రూ.5,257 కోట్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Municipal Administration Department – Engineering – Greater Warangal Municipal Corporation, Warangal – Administrative Sanction for an amount of Rs.5257.20 crores for works of Comprehensive Under Ground Drainage Scheme in GWMC, Warangal Phase-I – Orders – Issued.

MUNICIPAL ADMINISTRATION (UBS) DEPARTMENT

G.O.Rt.No.322 Dated: 07.03.2026
Read the following:

1. G.O.Rt.No.573, MA & UD (Engg.2) Department, dated 17.11.2024.
2. From C&DMA, Hyderabad Lr.No.803791/2025/M1, dated 16.12.2025 and dated 07.02.2026.

<>0<>

ORDER:

In the G.O. 1st read above, Government have accorded administrative sanction "In principle approval" for an amount of Rs.4170 Crores for taking up Comprehensive Under Ground Drainage (UGD) scheme in Greater Warangal Municipal Corporation (GWMC), Warangal.

2. In the reference 2nd read above, the Commissioner and Director of Municipal Administration, Hyderabad has informed that, after estimation, the scheme would be the cost of Rs.5257.20 Crores. However, while according administrative sanction specific financial tie-up was not indicated in the said administrative sanction. As such there is no progress in the announcement made by Hon'ble Chief Minister then. In order to tie-up the finance, the C&DMA, Municipal Administration Department has explored the opportunity of availing the scheme announced by Government of India in 2025-26 Union Budget called the Urban Challenge Fund. The funding pattern under Urban Challenge Fund is Government of India grant of 25% of the Project Outlay provided 50% is tied up with a Bank Loan or PPP and State / ULB will cover 25%. Ministry of Housing and Urban Affairs, Government of India facilitated Conferences and Study tours with External Aid partners such as ADB, EU, WB, KfW etc. KfW evinced interest in UGD for GWMC. After a series of interactions and field visits, KfW got its Mission to visit Warangal and had meetings with the C&DMA and Secretary to Government, Municipal Administration Department.

3. The Commissioner and Director of Municipal Administration, Hyderabad has informed that the Senior Sector Specialist Sustainable Urban Development, KfW Office, New Delhi, German Development Corporation has expressed its willingness to support the external funding for the said GWMC project under the Urban Challenge Fund guidelines. The KfW team has been appraised of the DPR prepared for GWMC, UGD project with project cost of Rs.5257.20 crores, and the KfW given their consent in principle for the same and requested the state to upload the Preliminary Project Report (PPR) in Department of Economic Affairs portal, for further process of the same.

4. The Commissioner and Director of Municipal Administration, Hyderabad has therefore requested the Government to accord administrative sanction for an amount of Rs.5257.20 crores for taking up the works Comprehensive Under Ground Scheme in GWMC, Warangal Phase-I, with the following funding structure for the GWMC UGD Project.

- 50% External Assistance (Loan)
- 25% Government of India support under UCF, and
- 25% State Government share

//2//

5. Government after careful examination of the matter, hereby accord administrative sanction for an amount of Rs.5257.20 crores (Rupees Five Thousand Two Hundred Fifty Seven Crores and Twenty Laksh only) for taking up the works of Comprehensive Under Ground Scheme in GWMC, Warangal Phase-I, with the following funding structure for the GWMC UGD Project.

- 50% External Assistance (Loan)
- 25% Government of India support under UCF, and
- 25% State Government share

6. This order issues with the concurrence of Finance (DCM) Department for their U.O.No 439-A/65/A2/DCM/2026, dated:13.2.2026

7. The Commissioner and Director of Municipal Administration, Hyderabad shall take necessary action accordingly in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr. T.K. SREEDEVI
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner and Director of Municipal Administration, Hyderabad.
Copy to:
The Engineer-in-Chief (PH), Hyderabad.
The Commissioner, Greater Warangal Municipal Corporation, Warangal.
P.S.to Secretary to Hon'ble C.M.
OSD to Secretary to Government, MA Department.
Sf/sc

//FORWARDED::BY ORDER//

ASSISTANT DIRECTOR

వరంగల్ ప్రతినిధి :మార్చి 07, నేటి శుభోదయ.:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి ) పరిధిలో సమగ్ర అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ (యుజిడి) పథకానికి తెలంగాణ ప్రభుత్వం భారీ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు కోసం రూ.5,257.20 కోట్లకు పరిపాలన అనుమతిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (యుబిఎస్) శాఖ జారీ చేసిన +హా౯.చీశీ.322 ప్రకారం, వరంగల్ ఫేజ్ఐలో సమగ్ర అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుకు ఈ నిధులను వినియోగించనున్నారు. నగరంలో కాలుష్యం తగ్గించడం, మురుగు నీటి పారుదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా ఉంది.ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను మూడు వనరుల ద్వారా అందించనున్నారు. ఇందులో 50 శాతం బాహ్య ఆర్థిక సహాయం (లోన్) 25 శాతం కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ చాలెంజ్ ఫండ్ (యుసిఎఫ్) కింద 25 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా ప్రాజెక్టు అమలుకు సంబంధించి జర్మనీకి చెందిన డెవలప్‌మెంట్ బ్యాంక్ కేఎఫ్ డబ్ల్య ఆసక్తి చూపినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ప్రాజెక్టు డీపీఆర్‌ను పరిశీలించిన కేఎఫ్ డబ్ల్య బృందం సూత్రప్రాయంగా ఆర్థిక సహాయం అంగీకరించినట్లు సమాచారం. చర్యల కోసం ప్రాథమిక ప్రాజెక్ట్ రిపోర్ట్ (పిపిఆర్)ను అప్‌లోడ్ చేయాలని సూచించింది.ఈ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం ఫైలు జారీ చేసింది. ఇకపై ఈ ప్రాజెక్టు అమలుకు అవసరమైన చర్యలు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ ప్రాజెక్టు పూర్తయితే నగరంలో మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, నగర పరిశుభ్రత మరియు పర్యావరణ పరిస్థితులు మెరుగుపడనున్నాయని అధికారులు తెలిపారు.

# మోనాప్లే హై స్కూల్ లో ఘనంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు.




సదాశివపేట మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట పట్టణం లోని మోనాప్లే హై స్కూల్ లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు స్కూల్ కరెస్పాండెంట్ రత్నమాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముస్లిమ్ పెద్దలు ప్రార్థనలు చేసారు ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

# జన్మదిన సందర్బంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వైస్ చైర్మన్ వై పండరి**





నారాయణఖేడ్ మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంలోని నాగల్గిద్ద మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి జన్మదిన వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పదో తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు పరీక్షల సమయంలో అవసరమైన పెన్నులు,పెన్సిల్లు,స్కేలు,హాల్ టికెట్ కవర్లు,చాపమార్లు పంపిణీ చేశారు.విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా రాయాలని, క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు సాధించవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, కాశీరాం, విజేందర్ రెడ్డి, మారుతి జ్యోతి, మల్లేశ్వరి మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన వారికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ ఇంచార్జ్ భీమా సేన, కేవీపీఎస్ మండల నాయకుడు గణపతి, వార్డ్ సభ్యుడు తుకారం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని పాల్గొన్న వారు తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్ మార్చి28న

**షాద్ నగర్ జిల్లా అదనపు న్యాయమూర్తి ఎస్. స్వాతి రెడ్డి**

**లోక్ అదాలత్ కోసం అధికారులతో జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశం**

**షాద్ నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ, నియోజకవర్గంలోని ఆయా పోలీస్ స్టేషన్ల సిఐల హాజరు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 07 :మార్చి 28న రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కోర్టు సముదాయంలో జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని బాధ్యత విధంగా నిర్వహించాలని 16వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం కోర్టులో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్ సన్నాహక సమావేశంలో జిల్లా అదనపు జడ్జ్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సాహితీ, షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ సీతారాం, నందిగామ సిఐ ప్రసాద్, కొత్తూరు సిఐ నరసయ్య, కేశంపేట నరహరి, చౌదరి గూడ ఎస్సై విజయ్ కుమార్, కొందుర్గు



ఎస్సై వెంకటేష్ అదేవిధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తాన తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డి పోలీసులు బ్యాంకు అధికారులతో మాట్లాడారు. ఘర్షణలు వ్యక్తిగత దూషణలు బ్యాంకులకు సంబంధించిన చెక్ బౌన్స్ కేసులు తదితర కేసులకు సంబంధించి పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ ఎంత ఉపయోగపడుతుందని ఈ అదాలత్ ద్వారా కక్షిదారులను రాజీపరిచి కేసులను తీసి వేసుకునేందుకు మంచి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు ఎక్కువ స్థాయిలో కేసులను రాజీపరచుకునే విధంగా పోలీసు శాఖ అదేవిధంగా బ్యాంకుల యాజమాన్యం కృషి చేయాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల షాద్ నగర్ పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన సీతారాం జిల్లా అదనపు జడ్జి ఎస్ స్వాతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆమెకు పూల మొక్కను బహుకరించారు..

# విద్యాబుద్ధులు నేర్పల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దుర్మార్గం

**- వెంటనే కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి**

**- ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ,పిడిఎస్ యు, ఏఐవైఎఫ్ ,**

**వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా**




ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దుర్మార్గమని వెంటనే కీచక ఉపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేయాలనీ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల రామకృష్ణ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్,పి.డి.ఎస్.య జిల్లా అధ్యక్షుడు మస్తాన్,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చింతల రమేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం నగరంలో గల ఖాజీపుర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హిందీ బోధిస్తున్న హర్షద్ ను సస్పెండ్ చేయాలని వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా పాఠశాలలో విద్యార్థినిలా పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ,ప్రైవేట్ భాగాలపై చేతులు వేస్తూ తీవ్రంగా లైంగిక వేధింపులకు పాల్పడటం దుర్మార్గం అన్నారు. వెంటనే విద్యాబుద్ధులు నేర్పల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దారుణం. వెంటనే కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుర్రా మనోజ్,పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నిరోధానికి సాలూర వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు

**కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన టీ.జి.ఎం.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 07 నేటి శుభోదయ :పొరుగు రాష్ట్రాల నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అడ్డుకునేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ పకడ్బందీ చర్యలు చేపట్టింది.నిజామాబాద్ జిల్లా సరిహద్దులోని సాలూర వద్ద టీ.జీ.ఎం.డీ.సీ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ ను నెలకొల్పారు.కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా చెక్ పోస్ట్ ను శనివారం లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు.ఈ చెక్ పోస్ట్ వద్ద వేయింగ్ మెషిన్ తో ఇసుక వాహనాల తనిఖీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.తద్వారా అక్రమ ఇసుక రవాణాతో పాటు,ఓవర్ లోడింగ్ ను సైతం నిరోధించేందుకు ఆస్కారం కలిగిందని ఎం.డీ భవేష్ మిశ్రా ఈ సందర్భంగా వెల్లడించారు.ఆన్లైన్ లో బుకింగ్ చేసుకుని మహారాష్ట్ర నుండి నిర్ణీత పరిమాణంలో నిబంధనలకు అనుగుణంగా ఇసుకను తరలించవచ్చని,అయితే సాలూర చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు.ఇదివరకు చెక్ పోస్ట్ లేకపోవడం వల్ల ఇసుక రవాణా విషయంలో పలు




అక్రమాలు జరిగేవని,ఈసారి అలాంటి వాటికి ఆస్కారం లేకుండా రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సాలూర వద్ద జిల్లా యంత్రాంగం సహకారంతో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీనివల్ల అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడంతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుందని తెలిపారు.అంతేకాకుండా ఓవర్ లోడ్ సమస్యను నిరోధించడం ద్వారా రోడ్లు చెడిపోకుండా,రోడ్డు ప్రమాద సంఘటనలు జరుగకుండా నిలువరించవచ్చని అన్నారు.అదేవిధంగా నిజామాబాద్ కు సమీపంలోనే మహారాష్ట్ర ఇసుక క్వారీలు ఉన్నందున ఇసుక అవసరమైన వారికి తక్కువ ధరకే ఇసుక లభ్యం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు.మంజీరాలో ఇసుక తవ్వకాలకు సంబంధించి సరిహద్దు సమస్య తలెత్తకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు.తెలంగాణ భూభాగాన్ని గుర్తిస్తూ స్పష్టంగా సరిహద్దులు ఏర్పాటు చేశామని అన్నారు.ఇసుక అక్రమ రవాణా విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని,ఇటీవల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలోనూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని ఆదేశించడం జరిగిందని గుర్తు చేశారు.ఇసుక తవ్వకం,రవాణాలో పారదర్శకత కోసం ప్రభుత్వం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని,ఇప్పటికే నిజామాబాద్ సహా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని ఎం.డీ భవేష్ మిశ్రా గుర్తు చేశారు.ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చెక్ పోస్ట్ నిర్వహణ సజావుగా జరగాలని,గట్టి నిఘాను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏ.డీ సంజయ్,ల్యాండ్ అండ్ సర్వే ఏ.డీ అశోక్,స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య బలోపేతానికి పలు కమిటీల ఏర్పాటు



నారాయణఖేడ్ మార్చి 7 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంలో మనూరు మండల మహిళా సమైక్యలో ఈరోజు సమైక్య బలోపేతం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇతర జిల్లాల నుంచి వచ్చిన సీనియర్ సిఆర్పీలు హాజరై మండల సమైక్యను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన చర్యలపై మార్గదర్శకాలు అందించారు.సమైక్య పనులు సక్రమంగా సాగేందుకు మరియు బాధ్యతలను పంచుకునేందుకు పలు సబ్ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పర్యవేక్షణ కమిటీ,సామాజిక పర్యవేక్షణ కమిటీ,బ్యాంకు లింకేజీ కమిటీ,జీవనోపాధుల కమిటీ మరియు ఆస్తి ధ్రువీకరణ కమిటీలను ఏర్పాటు చేశారు.ప్రతి కమిటీకి ప్రత్యేక బాధ్యతలు అప్పగించి,సమైక్య కార్యకలాపాలను పారదర్శకంగా మరియు సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండల సమైక్యపై ఉన్న బాధ్యతలు ఒక్కరిపై కాకుండా అన్ని సభ్యులపై సమానంగా ఉండేలా ఈ సబ్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కమిటీల ద్వారా గ్రామ స్థాయిలో జరిగే కార్యక్రమాలను పర్యవేక్షించడం,సభ్యులకు అవసరమైన మార్గనిర్దేశం చేయడం మరియు సమైక్యను అన్ని రంగాల్లో బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించారు.సమావేశంలో సామాజిక భద్రత,మహిళల అభివృద్ధి,జీవనోపాధి అవకాశాలు వంటి అంశాలపై కూడా సభ్యులకు అవగాహన కల్పించారు. కమిటీలకు సంబంధించిన విధులు,బాధ్యతలు మరియు నిర్వహణ విధానం గురించి సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిఆర్పీలు వై సాయి లీల,వి చిన్నమ్మ, మండల సమాఖ్య ఏపీఎం అనంతయ్య పాల్గొని కమిటీల సభ్యులకు శిక్షణ ఇచ్చారు.అలాగే మండల సమైక్య అధ్యక్షురాలు,సిబ్బంది మరియు ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



వరంగల్ ప్రతినిధి : మార్చి 07,నేటి శుభోదయ.:వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూము గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్,నగర మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తనిఖీ చేశారుఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ గోదాంలలో జిల్లాకు సంబంధించి ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎంలు ),వివిప్యాట్లను భద్రపరిచారని కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలు నిఘా, పోలీసు భద్రత ను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా పర్యవేక్షణకు సంబంధించిన రికార్డును కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ గోదాం ల వద్ద భద్రతను, సీసీ కెమెరాలు నిఘాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి,హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, కుసుమ శ్యాంసుందర్, నాగవెల్లి రజిని కాంత్, సయ్యద్ ఫైజుల్లా, ఎండి. నేహాల్, తదితరులతోపాటు ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు శిక్షణ కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందజేసిన అధికారులు




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మరియు నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బామిని దేవుల నాయక్, కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం మార్చి 02 నుండి శనివారం 07 తారీఖు వరకు ఐదు రోజులపాటు స్వర్ణ భారతి ట్రస్ట్ ముచ్చింతల్ లో సర్పంచులు ట్రైనింగ్ తీసుకోవడం జరిగింది అనంతరం పాల్గొన్నారు అధికారులు స్వర్ణ భారతి ట్రస్ట్ ముచ్చింతల్ తరఫున సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు పెండ్యాల గ్రామ సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి, నాగారం గ్రామ సర్పంచ్ బండారి లింగం నందుపల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ విలేకరులకు తెలియజేశారు

## అందరి భాగస్వామ్యంతో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

### కలెక్టర్ ఇలా త్రిపాఠి 2 కే రన్ లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే,మేయర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 07 నేటి శుభోదయ :అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నగరంలో 2 కే రన్ నిర్వహించారు.కంటేశ్వర్ బైపాస్ రోడ్డు నుంచి చేపట్టిన ఈ పరుగును కలెక్టర్ ఇలా త్రిపాఠి,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,నగర మేయర్ ఉమారాణి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.కంటేశ్వర్ బైపాస్ నుండి ప్రధాన మార్గాల మీదుగా పాత ఆర్డీఓ కార్యాలయం వరకు 2 కే రన్ కొనసాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని



అధికారులకు సూచించారు.అంకిత భావం,చిత్తశుద్ధితో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో పాల్గొనే అధికారులు,సిబ్బందిని గుర్తించి ఉత్తమ అవార్డులు అందజేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు.వివిధ వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున మేలు చేకూరేలా సమర్ధవంతంగా కార్యక్రమాలు అమలు చేయాలని,అందరినీ భాగస్వాములు చేయాలని సూచించారు.నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు మంచి పేరు తేవాలన్నారు.వైద్య శాఖతో సమన్వయం చేసుకుని మహిళలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా,14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మున్సిపల్ కార్మికులకు ప్రయోజనం చేకూరేలా,వారి న్యాయమైన కోర్కెలు పరిష్కారం అయ్యేలా తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ..ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆయా శాఖల వారీగా విస్తృత స్థాయిలో అమలు చేస్తూ నగర అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు.ప్రజలకు సదుపాయాలు మెరుగుపర్చేందుకు ప్రగతి ప్రణాళిక ఎంతో చక్కటి కార్యక్రమమని,అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి చక్కటి పేరు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,డిప్యూటీ కమిషనర్ రవి బాబు,తహసీల్దార్ విజయ్ కాంత్ రావు,ఆయా డివిజన్ల కార్పొరేటర్లు,మెప్మా,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలనతోనే గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి

### మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు

### వార్డు సభ్యులతో కలిసి పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్న సర్పంచ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 07 : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలనతో గ్రామాలు అభివృద్ధితోపాటు అందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. శనివారం కొత్తూరు మండలంలోని మక్తగూడలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు పాల్గొని పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారాలు వేరు చేయడం పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపారణతో ఎన్నడలేని విధంగా గ్రామాలు అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రావలిలా, వార్డ్ సభ్యులు చందర్, యశోద, రజిత,లావణ్య, ఉపాధ్యాయలు సత్యం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



నేటి శుభోదయ వికారాబాద్ 07మార్చి : మున్సిపల్ కార్మికులకు సన్మానం చేసిన వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డివికారాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం 10వ, 17వ, 23వ వార్డుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరిస్తేనే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి కూడా మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ఉంటేనే రోగాలు దూరంగా ఉంటాయని, అందరూ కలిసి పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం పట్టణ పరిశుభ్రతకు కృషి చేస్తున్న మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ విశ్వనాథం రాఘవేందర్, మాజీ కౌన్సిలర్ రెడ్యానాయక్, నాయకులు కృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మెప్మా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు సమాజానికి మూలస్తంభాలు: సీపీ అవినాష్ మొహంతి

### ఉప్పల్‌లో మల్కాజ్‌గిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




మల్కాజ్గిరి కమిషనరేట్ , మార్చి 7:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్ హాజరై మాట్లాడారు. సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని ఆయన పేర్కొన్నారు. మహిళలు అపారమైన సంకల్పం, సామర్థ్యంతో ప్రతి రంగంలోనూ విశేష విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తే మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తారని ఆయన అన్నారు.భారతీయ సంస్కృతిలో స్త్రీలకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్న ఆయన, దేశవ్యాప్తంగా అనేక రంగాల్లో మహిళలు నాయకత్వ బాధ్యతలు చేపడుతున్నారని చెప్పారు. మహిళా పోలీసు అధికారులు తమ విధులను ధైర్యంగా, నిబద్ధతతో నిర్వర్తించాలని, వృత్తి మరియు వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేసుకోవాలని సూచించారు.మల్కాజ్‌గిరి కమిషనరేట్





పరిధిలో మహిళా సిబ్బంది లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, నేర పరిశోధన, మహిళా భద్రత వంటి విభాగాల్లో సమర్థంగా సేవలందిస్తున్నారని కమిషనర్ ప్రశంసించారు. గృహహింస, ఇతర సామాజిక సమస్యల బాధితులకు మద్దతు, కౌన్సెలింగ్ అందిస్తూ మహిళా పోలీసులు ముఖ్యమైన సేవలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇతర అతిథి వక్తలు ఆరోగ్యం, పోషకాహారం, ఆర్థిక నిర్వహణ, మనస్తత్వశాస్త్రం వంటి అంశాలపై సెమినార్లు నిర్వహించారు.మల్కాజ్‌గిరి కమిషనరేట్‌కు చెందిన సీనియర్ అధికారులు, డీసీపీలు, మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేలమీద నెలవంకను తలపిస్తున్న బమ్మృకున్-ఉద్-దౌలా

### నేడు సీఎం చేతుల మీదుగా ప్రజలకు అంకితం






రాజేంద్రనగర్,మార్చి 07(నేటి శుభోదయ):హైడ్రా అంటే నగర నిర్మాణం..హైడ్రా అంటే చెరువులకు రక్షణ కవచం..ప్రాణవాయువును అందించే పార్కులను కాపాడేది హైడ్రా.ప్రజావసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములు కబ్జాల పాలవ్వకుండా కాపాడే వ్యవస్థ హైడ్రా.పర్యావరణహితమైన నగరనిర్మాణం జరగాలన్న ప్రభుత్వ లక్ష్యం దిశగా హైడ్రా అడుగులేస్తోంది.మొదటి విడత పునరుద్ధరించ తలపెట్టిన 6 చెరువుల్లో గతేడాది అంబర్‌పేటలోని బతుకమ్మకుంటకు జీవంపోస్తే..ఈ ఏడాది పాతబస్తీలోని బమ్మృకున్-ఉద్-దౌలా లేక్ తో పాటు..కూకట్‌పల్లి నల్లచెరువును అందుబాటులోకి తెస్తోంది.హైడ్రా అంటే కూల్చివేతలు కాదు..నగర నిర్మాణం అనేట్టు నగరంలో రూపుదిద్దుకుంటున్న చెరువులు రుజువు చేస్తున్నాయి.నేల మీద నెలవంకను తలపించే విధంగా రూపొందించిన బమ్మృకున్-ఉద్-దౌలా చెరువును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ఆదివారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభించనున్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖలు పూర్తి చేశాయి.2 వేల మందికి పైగా కూర్చునేందుకు వీలుగా కుర్చీలు ఏర్పాటు చేశారు.సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.చెరువు చరిత్రను చెబుతూ తయారు చేసిన ఏవీ ప్రదర్శనకు వెసులుబాటుగా డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.మరుగునపడిన చరిత్రకు జీవం.. బమ్మృకున్-ఉద్-దౌలా చారిత్రక చెరువు.1770లో ఈ చెరువును నిజాం పాలనలో నిర్మించారు.250 ఏళ్ల క్రితం ఈ చెరువును నిర్మించారు.ఒకప్పుడు 104 ఎకరాలకు పైగా ఉండేదని చరిత్ర చెబుతోంది.ఈ చెరువు చరిత్రను పరిశీలిస్తే..నిజాం పాలనలో అప్పటి ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ మీర్ మూస ఖాన్ రుకన్ ఉద్ దౌల బహదూర్ దీనిని నిర్మించారు. ఆ కాలంలో హైదరాబాద్ నగరంలో తాగునీటి కొరత ఎక్కువగా ఉండేది.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రుక్న్-ఉద్-దౌలా తన సొంత నిధులతో ఈ చెరువును నిర్మించారు.నిజాం నవాబులు ఈ చెరువులో వనమూలికల బెరడులు,కొమ్మలు వేసి..చెరువు కింద తవ్విన ఊట బావిలో నీటిని వాడేవారని..ఔషధ గుణాలుండేవి అని..చరిత్రకారులు చెబుతున్నారు.ఈ చెరువు వద్ద మొహర్రం సందర్భంగా జరిగే కార్యక్రమాల కోసం ఒక ఆశూర్‌ఖానాను కూడా నిర్మించారు.అన్ని మతాలు,వర్గాల ప్రజలు ఈ చెరువు నీటిని ఉపయోగించుకోవచ్చని ఆయన ప్రకటించారు.దీంతో ఈ చెరువు హైదరాబాద్ నగర ప్రజలకు ముఖ్యమైన నీటి వనరుగా నిలిచింది.కాలక్రమంలో ఆక్రమణలకు గురై నాలుగున్నర ఎకరాలకు పరిమితమైంది.పాతబస్తీ నుంచి చెరువుల పునరుద్ధరణ చేపట్టాం.ఆక్రమణలు తొలగించి 17.50 ఎకరాలకు విస్తరించాం.ఈ చెరువు ఎంతో సుందరంగా తయారయ్యింది.నేల మీద నెలవంకను తలపిస్తోంది.హైడ్రా పనితనానికి నిదర్శనం.. 250 ఏళ్ల చరిత్ర ఉన్న బమ్మృకున్-ఉద్-దౌలా చెరువు కబ్జాలపాలవుతుంటే చాలా బాధ పడ్డాం..ఇప్పుడు చెరువును హైడ్రా పునరుద్ధరించిన తీరును చూస్తే ఎంతో ముచ్చటేస్తోందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.హైడ్రా పనితనానికి నిదర్శనంగా ఈ చెరువు నిలుస్తుందని కొనియాడారు.ఆదివారం ముఖ్యమంత్రి ప్రారంభోత్సవంలో పెద్దయెత్తున పాల్గొనడానికి సిద్ధమయ్యారు.భారీగా తరలివచ్చి సీఎంకు స్వాగతం పలుకుతామని చెబుతున్నారు.ఈ ఏర్పాట్లను హైడ్రా అదనపు కమిషనర్ ఆర్ సుదర్శన్,హైడ్రా ఏసీపీలు తిరుమల్,ఉమామహేశ్వర రావు పరిశీలించారు.చెరువు అభివృద్ధిని చూసి..హైడ్రా అధికారులను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అభినందించారు.ఆదివారం జరగనున్న కార్యక్రమాలను అధికారులతో సమీక్షించారు.

## మహిళలకు సమాన అవకాశాలు అవసరం

### శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల ముఖ్య సలహాదారు పమ్మి సునీత




హైదరాబాద్, మార్చి 07: జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో సమానంగా అన్నింటిలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల ముఖ్య సలహాదారు పమ్మి సునీత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణగూడ లోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లంకా భవానీ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పమ్మి సునీత ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. మహిళల్లో ప్రతిభావంతులైన వారు చాలా ఉన్నారని, వారికి ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వాలిసన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారతతోనే వారి సమస్యలు పరిష్కారం కాగలవని, స్త్రీలు శక్తివంతులైనప్పుడే అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. మహిళలు అబలలు కాదని వారు తలచుకుంటే ఏదైనా చేయగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆమె పిలుపునిచ్చారు. ఉన్నత శిఖరాలకు చేరుకున్న మహిళలను నేటి విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబంతో పాటు రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆధునిక జీవన విధానంలో మహిళలకు బాధ్యతలు పెరుగుతున్నాయని, మహిళలను అర్థం చేసుకుని వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పలువురు మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించారు. గీతా ప్రకాష్ నాయుడు, పి.శిరీష, మట్టే వినోద, భారతి కల్యాణ్ దుర్గ, గీత, జి. వేంకటేశ్వర్లు, కేశిరాజు కామేష్, తదితరులు పాల్గొన్నారు.




# పంజా విసిరిన ఏసీబీ

### తహసీల్దార్ శ్రవణ్ ఇంట్లో ఏసిబి సోదాలు




కరీంనగర్, నేటి శుభోదయ ::: ఏసీబీ అధికారులు తహసీల్దార్ శ్రవణ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. కరీంనగర్ లోని గజ్వేల్ తహసీల్దార్ కమటం శ్రవణ్ ఇండ్లలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నారు.నగరంలోని మహారాజా బార్ అండ్ రెస్టారెంట్ వెనుక ఉన్న ఇంటితో పాటు ఆర్టీసీ కాలనీలో రెండు చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.దీంతో పాటు శ్రవణ్ కుమార్ తండ్రి ఇంటి వద్ద లక్ష్మీనగర్ లోని సోదరి ఇంట్లో సైతం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.భారీగా నగదు, బంగారం సీజ్ చేసినట్లు సమాచారం. సోదాకు వచ్చే ముందు సమాచారం అందుకొన్న తహసీల్దారు శ్రావణ్ హిందూపూర్ కాలనీలోని తన ఇంటినుండి ఒక బ్యాగును కిందకు విసిరేసినట్లు తెలుస్తుంది. బ్యాగులో భారీగా నగదు పట్టుబడినట్లు సమాచారం.

## గర్భాశయ క్యాన్సర్ రాకుండా హెచ్ పి వి టీకా ఇప్పించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 07 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మార్చి 8న మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు 14 సంవత్సరముల బాలికలందరికి సర్వైకల్ క్యాన్సర్ నివారణకై హెచ్ పి వి టీకాలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లాలోని వైద్యాధికారులు,పిహెచ్ స్సి పర్యవేక్షణ అధికారులు,వైద్య సిబ్బందికి జూమ్ మీటింగ్ ద్వారా హెచ్పీవీ వ్యాక్సినేషన్,ఇతర జాతియ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ హెచ్ పి వి అనేది హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ఇది పునరుత్పత్తి మార్గం యొక్క సాధారణ సంక్రమణ అని అంటారు.గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నకు ప్రధాన కారణం ఈ హెచ్ పి వి వైరస్ అవుతున్నది.దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ చేతుల మీదుగా ఫిబ్రవరి 28 రోజున ఇది ప్రారంభించడం జరిగింది.అదేవిధంగా రాష్ట్రంలో కూడా అదే రోజు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేత ప్రారంభిశీచడం జరిగిందన్నారు.భారతదేశ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తర్వాత రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ అయినందున దీనిని అరికట్టడానికి హెచ్ పి వి టీకాలు వేయడం జరుగుచున్నది.హెచ్పీవీ టీకాలు వేయడం,క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్ కొత్త కేసులను,మరణాలను తగ్గించవచ్చు అన్నారు.జిల్లాలో 14 సంవత్సరాల వయస్సున్న బాలికలు మొత్తం 12363 ఉన్నారని వీరందరికీ మొదటగా మార్చి 8 నాడు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి,సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఇవ్వడం జరుగుతుందని తరువాత అన్ని పీహెచ్సీలలో ప్రారంభమవుతుందన్నారు.కావున జిల్లా ప్రజలందరూ ఇది కొత్త వ్యాక్సిన్ కాదని ఇది 2006 సంవత్సరం నుండి ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు.అదేవిధంగా హెచ్ పి వి వ్యాక్సిన్ గార్డసిల్-4 చాలా ఖరీదైందని సుమారు ఐదు వేల నుండి ఆరు వేయిల రూపాయలు విలువ చేసే హెచ్ పి వి వ్యాక్సిన్ ను ప్రభుత్వ హాయంలో అర్హులైన 14 సంవత్సరాల అమ్మాయిలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.కావున జిల్లా ప్రజలు సంతానం కలగదని,గర్భస్రావాలు అవుతాయని,పుట్టుకతో వచ్చే లోపాలకు కారణమవుతుందని,ఎటువంటి అపోహలకు గురీ కావద్దని,ఇది చాలా సురక్షితమైన టీకా అని అర్హులైన 14 సంవత్సరాల అమ్మాయిల అందరికీ అంటే 7మార్చి 2011 నుండి 8 మార్చి 2012 మధ్యలో పుట్టిన అమ్మాయిలకు ఇప్పించాలన్నారు.100% అర్హులైన అమ్మాయిలందరికీ హెచ్ పి వి టీకా ఇచ్చేలా వైద్యాధికారులు,పర్యవేక్షణ అధికారులు పర్యవేక్షించాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్,జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ రవీందర్,డాక్టర్ సమత,డాక్టర్ అశ్విని,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్వేత,డాక్టర్ వెంకన్న,డాక్టర్ వెంకటేష్,డాక్టర్ శ్రావ్య,డి పి ఓ విశాల,డి హెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,ఫార్మసీ అధికారి నారాయణ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులకు ఘన సన్మానం

### మహిళల సేవలు అభినందనీయం ఏసీపీ ఎం.రమేష్




మంథని / గోదావరిఖని, మార్చి -07, నేటి శుభోదయ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ఎం. రమేష్ పోలీస్ అధికారులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ.... మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువగా ఉంటుందని, వారు ఏ రంగంలోనైనా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. దేశంలోని అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో హక్కులు ఉన్నాయని తెలిపారు.మహిళా అధికారులు తమ పూర్తి శక్తి, సామర్థ్యాలతో విధులు నిర్వహిస్తూ తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పురుషుల కంటే మహిళల్లో నిబద్ధత ఎక్కువగా ఉంటుందని, పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు.పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, రైటర్, పెట్రోలింగ్, బ్లూ కోట్స్, సైబర్ వారియర్స్, పాఠశాలలు మరియు కళాశాలల్లో షీ టీమ్స్ ద్వారా సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమాలు, ముఖ్యమైన బందోబస్త్ బాధ్యతలను మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గృహహింస, వైవాహిక వివాదాల వంటి కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సెలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు.మహిళలు పలు రంగాల్లో సాధిస్తున్న విజయాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్న ఏసీపీ, మహిళా అధికారులు ధైర్యంగా ఉండి తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. మహిళా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం ఎస్సై సంధ్యారాణి, రామగిరి ఎస్సై దివ్య, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై అనూష, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గంగారం గ్రామంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభం దేవేందర్ నాయక్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభించడం జరిగిందన్నారు ఈ యొక్క కార్యక్రమంలో క్లీన్ చేయడం రోడ్లు క్లీన్ చేయడం పిచ్చి మొక్కలు లాంటివి తీసివేయడం కార్యక్రమాలు చేశామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తో పాటు ఉపసర్పంచ్ మహేందర్ వార్డు మెంబర్ ఎం రవి, లావణ్య రాజు, దేవా సెక్రెటరీ నవీన్ యాదవ్ శివకుమార్ టీచర్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేయడం జరిగింది

## -ఏపీ ఈఏ కాన్ఫరెన్స్ కు హాజరైన కే యం డి సి అధ్యాపకురాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలో గల స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల సోషల్ సైన్స్ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డాక్టర్ ఎస్.కె.ఆషా బేగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం లో జరుగుతున్న ఎక్స్ ఎల్ ఐఐ ఆంధ్రప్రదేశ్ ఎకానమిక్ అసోసియేషన్ (ఏపిఈఏ ). కాన్ఫరెన్స్ కు హాజరై ఎంపవర్మెంట్ ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్స్ త్రూ డిజిటల్ లిటరసీ, కెపాబిలిటీ బిల్డింగ్స్ ఫర్ వికసిత్ భారత్ 2047‘ అనే అంశంపై రీసెర్చ్ పేపర్ ను ప్రజెంట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె.ఆషాబేగంను కళాశాల సెక్రటరీ కోట అప్పిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.వి. రమణారావు, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు అభినందించారు.

## మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బందెల ధర్మపురి(చింటు)నియామకం.

### నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం



(నేటిశుభోదయ)మార్చి 07.:సిరికొండ మండలకేంద్రంలో శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో సిరికొండ మండలం ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా సిరికొండ గ్రామనికి చెందిన బందెల ధర్మపురిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతను ఏర్పరిచిన దినేష్ కులాచారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మరియు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లుతు పార్టీ బలోపేతనికి కృషి చేయలని సూచించారు. తమకు అప్పగించిన బాధ్యతను గుర్తించి నిబద్ధతతో పని చేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండల బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.